RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 30 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి శనివారం 07-03-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## అలరించిన శాసనసభ్యుల

### సాంస్కృతిక కార్యక్రమాలు



**విజయవాడ, మార్చి 06 (నేటి మనదేశమ్) :** సెంబ్లీ సమావేశాల ముగింపు సంద ర్భంగా విజయవాడలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. నేతలంతా తమ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. నేతల కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక ఆహ్లాదకర వాతా వరణంలో జరిగింది. ముఖ్య అతిథులుగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నేతలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. నేతల పిల్లలతో మంత్రి నారా లోకేశ్ సరదాగా ఆటలు ఆడారు. ‘ ఆటవిడుపు’ పేరిట ఇటీవల నిర్వహించిన క్రీడల్లో గెలు పొందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బహు మతులు ప్రదానం చేశారు.

బడ్జెట్ సమావేశాలు పూర్తయిన సందర్భంగా సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు మంత్రి పయ్యావుల కేశవ్ ఆత్మీయ విందు ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో...

గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ ప్రార్ధనా గీతం ఆలపించారు.

## పిల్లలు సోషల్ మీడియా వాడకుండా చర్యలు

### సీఎం చంద్రబాబునాయుడు



**అమరావతి, మార్చి 06 (నేటి మనదేశమ్) :** పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. 13 ఏళ్లలోపు వారు సామాజిక మాధ్యమాలు వినియోగించకుండా నిషేధం విధించనున్నట్లు తెలిపారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా శాసనసభలో చంద్రబాబు మాట్లాడారు. “13 ఏళ్ల లోపు వారికి సంబంధించి సోషల్‌మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చింది. ఆ వయసు లోపు వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతాం. 13-16 ఏళ్లలోపు వారికి సంబంధించి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. సోషల్‌మీడియా వల్ల మన పిల్లలు నష్టపోకూడదు. దానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది” అని సీఎం స్పష్టం చేశారు. టెక్నాలజీని వాడుకుంటే ఆయుధంగా పనిచేస్తుందని, బానిసైతే జీవితాలు నాశనమవుతాయన్నారు.

## వైకాపా ఆర్థిక విధ్వంసంతో ఏపీ 30 ఏళ్లు వెనక్కి: పవన్



**అమరావతి,మార్చి 06 (నేటి మనదేశమ్) :** వైకాపా ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. ద్రవ్య వినిమియ బిల్లుపై శాసనసభలో ఆయన మాట్లాడారు. “గత ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల మేర అప్పులు మాపై ఉంచి వెళ్లింది. రూ.35 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. మేము రూ.25 వేల కోట్ల బిల్లులు చెల్లించాం. వైకాపా ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నిధులు నిరుపయోగమయ్యాయి” అని అన్నారు.

“జలజీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఈ పథకానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ 5 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు.

న్యాయశాఖకు కూటమి ప్రభుత్వం చాలా ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా కోర్టు భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయి” అని పవన్ అన్నారు. వైకాపాలోని కొందరు ఇష్టం వచ్చినట్లు తిట్టి కులం వెనుక దాక్కుంటున్నారని పవన్ ఆరోపించారు.

## టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ

### బాధ్యతలు స్వీకరించిన రవిచంద్ర



**తిరుమల, మార్చి 06 (నేటి మనదేశమ్) :** టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ రవిచంద్ర తిరుమల వేంకటేశ్వరుడి ఆలయంలో శు క్రవారం ఉదయం 7.34 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వేంకటేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. తిరుమల యాత్రికులకు సాటి యాత్రికుడిగా సేవ చేస్తానని చెప్పారు. యాత్రి కుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చా యని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో ప్రజలకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

## ప్రతిపక్షం తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది

### – ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి, మార్చి 06 (నేటి మనదేశమ్) :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్.. ‘ఫ్యామిలీ బడ్జెట్’ అని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బడ్జెట్‌పై చర్చలో ఇతర విషయాలు రావడం బాధా కరమన్నారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. మహిళ లకు ఉచిత సిలిండర్లు ఇచ్చి ఆర్థిక భారం తగ్గించామన్నారు. మహిళల సమస్యలు తెలుసు కాబట్టే.. ఉచిత బస్సు సదు పాయం కల్పించా మన్నారు. సామాన్యుడికి మేలు చేసేందుకే అన్న క్యాంటీన్లు పెట్టినట్లు వివరించారు. “ప్రజా ప్రతినిధులుగా మనం ఏం చేశామన్నదే కీలకం. మనం చేసిన పనులు మాత్రమే చరిత్రలో ఉంటాయి. గత వైకాపా ప్రభుత్వం 153 లక్షల టన్నుల చెత్తను వదిలిపెట్టి వెళ్లింది.

తరువాయి 2లో..

## పశ్చిమాసియాపై మోదీ మౌనం

## దేశానికే ముప్పు

### – కాంగ్రెస్ సహా పలు విపక్షాల ఆందోళన



**దిల్లీ, మార్చి 06 :** పశ్చిమా సియాలో ఉద్రిక్తతలు భారత్ గడప వరకు చేరుతున్నా ప్రధాని మోదీ మౌనం వీడక పోవడం ఆందోళన కరమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం విమర్శిం చారు. ఇటువంటి క్లిష్ట సమ యంలో దేశం తరఫున ధైర్యంగా నిలబడి మాట్లాడ గలిగే నాయకుడు కావాలని ఆయన వ్యాఖ్యానించారు. ‘శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచేయడంతో యుద్ధం మన సరిహద్దు

తరువాయి 2లో..

## మాజీ సైనికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

### – జిల్లా సైనిక్ బోర్డు కమిటీ సమావేశంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**విశాఖపట్నం, మార్చి 06 (నేటి మనదేశమ్) :** దేశ రక్షణలో సేవలందించిన మాజీ సైనికులు, వీరమరణం పొందిన సైనికుల కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సమర్థవంతంగా వారికి చేరేలా, వారి సమస్యలు, విజ్ఞప్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన జిల్లా సైనిక్ బోర్డు కమిటీ సమావేశంలో మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు అందుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు స్థితిపై సమీక్షించారు. గృహ స్థలాల కేటాయింపు విష యంలో ఆనందపురంలో వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ఇప్పటికే గుర్తించిన లేఅవుట్‌లో స్థలాలను కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటిగ్రేటెడ్ సైనిక్ భవన్ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం సమకూర్చే అంశంపై కూడా సమావేశంలో చర్చించి ఉన్నతాధికారులతో కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. మాజీ సైనికులకు ప్రకటించిన క్యాష్ అవార్డులు పెండింగ్‌లో ఉండకుండా త్వరితగతిన చెల్లించాలని అధికారులకు చెప్పారు. వారి ఉపాధి అవకాశాల పెంపు కోసం స్వయం ఉపాధి పథకాలపై దృష్టి పెట్టాలని, అవసరమైన

తరువాయి 2లో..

## ఏపీలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ప్రోత్సహిస్తాం

### – మంత్రి నారా లోకేశ్



**అమరావతి, మార్చి 06 (నేటి మనదేశమ్) :** రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్స హిస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మాన్యు ఫ్యాక్చరింగ్ క్లస్టర్ల వివరాలు, ఈఎంసీలో పరిశ్రమలకు ఇప్పటికే కేటాయించిన భూ విస్తీర్ణం, ఖాళీగా ఉన్న భూ విస్తీర్ణంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్న లకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో మూడు ఎలక్ట్రానిక్ మాన్యు ఫ్యాక్చ రింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు. ఏపీలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉంది కాబట్టే... ఇక్కడ పెట్టు బడులు పెట్టాలని, ఎలక్ట్రానిక్ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాలని కేంద్రం కూడా ప్రోత్స హిస్తోందన్నారు. ఇందులో భాగంగా విశాఖలో ఏసిప్ అనే సంస్థకు భూములు కేటాయించినట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని, చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే.. యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి...

# ప్రతిపక్షం తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది

లక్షాధికారులను ఎలా చేస్తారో చెప్పాలని నిలదీశారు. పీఎం ఫసల్‌బీమా యోజన అమల్లో లెక్కలు సరిగా లేవని ఆరోపించారు. మొక్కజొన్న, మామిడి, పొగాకు, మిరప, టమాటా, వరికి గిట్టుబాటు ధర రావడం లేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాల్లో కొన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. 'సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్' అని మీరే అంటే ఎలా? అని ప్రశ్నించారు. బొత్స ఆరోపణలను మంత్రులు లోకేశ్, పయ్యావుల కేశవ్, ఆనం రామనారాయణరెడ్డి ఖండించారు.

బొత్సకు వచ్చిన జాబితా ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలని మంత్రి లోకేశ్ డిమాండ్ చేశారు.

ఆరోపణలు చేసినప్పుడు ఆధారాలు ఇవ్వాలని మంత్రి పయ్యావుల కోరగా.. అబద్ధాలు చెప్పాల్సిన అవసరం తమకు లేదని బొత్స అన్నారు.

# పశ్చిమాసియాపై మోదీ మౌనం దేశానికే ముప్పు

వరకూ వచ్చింది. మన చమురు దిగుమతుల్లో 40 శాతానికి పైగా రవాణా జరిగే హర్మూజ్ జలసంధి మార్గంలో ఉద్రిక్తతలు పెరగడం ఆందోళనకరం. ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు సరఫరాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ప్రస్తుతం యావత్ ప్రపంచం అనిశ్చితిలో ఉంది. రాబోయేది కష్టకాలం. ఇటువంటి పరిస్థితుల్లో ప్రధాని నోరు విప్పకపోవడం దేశ భద్రతకే ముప్పు' అని 'ఎక్స్' వేదికగా రాహుల్ హెచ్చరించారు. భారత వ్యూహాత్మక, జాతీయ ప్రయోజనాలపై మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. మోదీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం దిగ్భ్రాంతికరమని, ఇంతకు ముందెన్నడూ భారత్ ఇలా ప్రవర్తించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. భారత్ నేతృత్వంలో నిర్వహించిన యుద్ధ విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళ్తున్న ఇరాన్ నౌకను హిందూ మహాసముద్రంలో అమెరికా ముంచివేయడాన్ని సీపీఐ(ఎం), నేషనల్ కాన్ఫరెన్స్, ఆమ్‌ఆద్మీ పార్టీల నేతలు ఖండించారు. ఇరాన్ నౌకపై దాడిని యుద్ధ విన్యాసాలు నిర్వహించే భారతదేశ హక్కుపై దాడిగా పేర్కొన్నారు.

ఇరాన్‌కు భారత్ మద్దతునివ్వాలని కాంగ్రెస్ కోరుకుంటోంది: భాజపా

కాంగ్రెస్ ఆరోపణలపై అమిత్ మాలవీయ, ప్రదీప్ భండారి సహా పలువురు భాజపా నేతలు స్పందించారు. ఇరాన్‌కు భారత్ గుడ్డిగా మద్దతునివ్వాలని కాంగ్రెస్ ఆకాంక్షిస్తోందని, విభజన రాజకీయాలను అనుసరిస్తున్న ఆ పార్టీ భారత వ్యతిరేకి అని వారు మండిపడ్డారు. పౌరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విదేశాంగ విధానాన్ని నడిపించాలని హితవు పలికారు.

# మాజీ సైనికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. రైతు బజార్లలో మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు ఒక్కో దుకాణం కేటాయించాలని సైనిక్ బోర్డు ప్రతినిధులు చేసిన విజ్ఞప్తిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖలు ఈ అంశాన్ని పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాజీ సైనికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెన్షన్, విద్యా సహాయం, ఉపాధి అవకాశాలు, వైద్య సేవలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జిల్లా సైనిక్ బోర్డు కమిటీ వైస్ ప్రెసిడెంట్, విశ్రాంత లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.ఎం. బాషా, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి, పి.సి. శేఖర్, వీఎంఆర్డీఏ సెక్రటరీ మురళీ కృష్ణ, ప్రత్యేక ఉప కలెక్టర్ శేష శైలజ, ఆర్‌డబి ఎస్.ఈ. జాన్ సుధాకర్, ఎంప్లాయిమెంట్ అధికారిణి అరుణ, ఏసీపీ లక్ష్మణమూర్తి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మండలిలో ప్రతిపక్ష నేత బొత్సకు అస్వస్థత

**అమరావతి, మార్చి 06 (నేటి మనదేశమ్) :** శాసన మండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్య నారాయణ అస్వస్థతకు గురయ్యారు. సభలో ప్రసంగిస్తూ ఇబ్బందిపడటంతో అక్కడి అధికారులు అత్యవసరంగా అసెంబ్లీకి వైద్యులను పిలిపించారు. పరీక్షించిన వైద్యులు.. బీపీలో హెచ్చుతగ్గుల వల్లే అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. వైద్యుల సూచన మేరకు బొత్స ఇంటికి బయల్దేరారు. సభలో ప్రసంగించేటప్పుడు పరిస్థితిని గమనించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయన్ను విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించే అవకాశం ఉంది.

# వివేకానంద అనాధాశ్రమంనకు చేరిన వృద్ధురాలు జోశ్విన్....


**విశాఖపట్నం, మార్చి 06 (నేటి మనదేశమ్) :** వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకా నంద అనాధాశ్రమం నకు, మూడు రోజుల క్రిందట, వన్ టౌన్ పోలీస్ శాఖ వారు 84 సంవత్సరాలు గల జోశ్విన్ అనే వృద్ధురాలను వివేకనంద ఆశ్రమమునకు తీసుకువచ్చి అప్పగించారు. ఈ వృద్ధురాలకు మతిస్థిమితం సరిగా లేనట్లు



తెలుస్తుంది, అడ్రస్సు అడగగా అడ్రస్ సరిగా చెప్పటం లేదు, ఆమె ఆంగ్లో ఇండియన్ అని చెప్తుంది ఎవరైనా ఈమె గురించి ఆచూకీ తెలుసుకోవాలంటే, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ గాని, వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకనంద సంస్థను గాని సంప్రదించగలరని మనవి.

ఫోన్ : 8297568913.

# ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నేషనల్ వెబినార్




**భీమునిపట్నం: మార్చి 6 నేటి మనదేశమ్:** స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేఖ అధ్యక్షతన , ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నేషనల్ వేబినార్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయస్థాయిలోని ప్రముఖులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డా. సిహెచ్ తులసి గ, ఆంధ్ర యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆచార్యులు, ఆంధ్ర యూనివర్సిటీ ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎ .పల్లవి , విజయనగరం ఎడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పి సౌమ్య లతా , కె ఎల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రముఖ సైకాలజిస్ట్ , డాక్టర్ సుమతి గుంటక , ప్రముఖ ఇంటర్ ప్రినియర్ షైకా తభాసం , కూచిపూడి నర్తకి , హైదరాబాద్ నృత్య భారతి ఫౌండర్ స్వాతి సోమనాథ్ తదితరులు ఆన్లైన్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షులు వహించిన డాక్టర్ పి సురేఖ మాట్లాడుతూ నేటి కాలంలో ఆడపిల్లలకు మగ పిల్లలకు సమాన అవకాశాలు ఉన్నాయని, అవకాశాల్ని వినియోగించుకుని ఆడపిల్లలు తమ కాళ్ళ పైన తమ నిలబడాలని, ధైర్యంగా సమాజంలో ఉండాలని తెలియజేశారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ యొక్క అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ తులసి మాట్లాడుతూ నేటి కాలంలో ప్రభుత్వం స్త్రీ,పురుషులకు సమాన అధికారాలు ఇచ్చిందని, స్త్రీలకు ఉన్నతి స్థానంలో నిలబడడానికి ఇదే సరైన సమయమని, స్త్రీలు ఏ రంగంలోనైనా రాణించగలరని, కుటుంబానికి సమాజానికి ముఖ్యం స్త్రీ అని అన్నారు. నిజానికి కుటుంబం అయినా సమాజమైన స్త్రీ మీదే ఆధారపడి ఉంటుందని, స్త్రీ యొక్క ఔన్నత్యాన్ని గురించి తెలిపారు. శైకా తబాసుం మాట్లాడుతూ తను ఢిల్లీలో ఒక ఎంటర్ ప్రీమియర్ గా ఆర్టిస్ట్రీ అడ్డాకు ఫౌండర్ గా ఏ విధంగా ఎదిగినది వివరించి, ప్రతి ఒక్కరిలోనూ నైపుణ్యం ఉంటుందని , ప్రతీ ఒక్కరి లోనూ ఏదో ఒక కళ ఉంటుందని , దానిని మనమే గుర్తించాలని చెప్పారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ జి సుమతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమను తమ ప్రేమించాలని , వారు చేసిన పని వారి నైపుణ్యాన్ని వారే ముందు గుర్తించాలని , ఆత్మ న్యూనత ఉండకూడదని, ఆత్మ గౌరవాన్ని కాపాడుకుంటూ వృత్తి లోని ముందుకు సాగాలని అన్నారు. విజయనగరం ఎడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పీ సౌమ్య లత మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ సమాజంలో సవాళ్లను ఏ విధంగా ఎదుర్కోవాలి , ఎలా ధైర్యంగా ఉండాలి , తన స్వయం అనుభవాలను తెలియజేస్తూ వివరించారు. జాతీయస్థాయిలో ప్రముఖ కూచిపూడి నర్తకి స్వాతి సోమనాథ్ కూచిపూడి వంటి ప్రాచీన కళలను నేర్చుకొనడం ద్వారా వచ్చే ఉపయోగాలను తెలియజేస్తూ వాటిని నేర్చుకోవడం వలన ఏ విధమైనటువంటి ఉద్యోగ అవకాశాలు వస్తాయో , మానసికంగానూ శారీరకంగానూ ఏ విధంగా దృఢత్వాన్ని పొందుతారే విషయం ను వివరించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. డి. ప్రవీణ మాట్లాడుతూ స్త్రీలు ఎదుర్కొనే సమస్యలు, వాటి పరిస్కారాలు వివరించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి ప్రవీణ, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ బి ప్రసాద్ రావు, మ్యాథమెటిక్స్ అధ్యాపకులు డాక్టర్ విద్యాసాగర్, ఇంగ్లీష్ అధ్యాపకులు డి మాధురి , వెంకటరావు , గౌరీ శంకర్, సహదేవుడు, కె పార్వతీదేవి, ఇతర అధ్యాపక బృందము , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్కార్ట్స్ కుబోటా కొత్త 'సౌత్ స్పెషల్' వరి ట్రాక్టర్ సిరీస్‌ను ప్రారంభించింది

## వరి సాగు కోసం ప్రత్యేకంగా 'శౌర్య' శ్రేణి పరిచయం




**నెల్లూరు /గుంటూరు / విశాఖపట్నం, మార్చి 06 (నేటి మనదేశమ్) :** వ్యవసాయ యంత్రాలు మరియు నిర్మాణ పరికరాల తయారీలో అగ్రగామి సంస్థ అయిన ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ , పవర్ ట్రాక్ శౌర్య పేరుతో కొత్త 'సౌత్ స్పెషల్' వరి ట్రాక్టర్ సిరీస్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ సిరీస్‌లో 39 హెచ్‌పి నుండి 52 హెచ్‌పీ విభాగాలలో ఐదు వేర్వేరు రకాలను అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మరియు కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలలోని వరి సాగు ప్రాంతాల కోసం ప్రత్యేకంగా రూపొం దించిన మొట్టమొదటి వరి మరియు మాగాణి ప్రత్యేక సిరీస్ ఇది. పవర్ ట్రాక్ బ్రాండ్ ద్వారా ఈ రకమైన ప్రత్యేక శ్రేణిని పరిచయం చేయడం ఇదే తొలిసారి. దీని ద్వారా కీలకమైన వ్యవసాయ యాంత్రీకరణ విభాగంలో కంపెనీ తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంటోంది. భారతదేశంలో ఎస్కార్ట్స్ కుబోటా సంస్థ... కుబోటా, ఫామ్‌ట్రాక్ మరియు పవర్‌ట్రాక్ అనే మూడు బ్రాండ్‌ల పేరుతో ట్రాక్టర్లను విక్రయిస్తోంది. ఇవి వరుసగా ప్రీమియం, ఎంట్రీ-ప్రీమియం మరియు వాల్యూ విభాగాల అవసరాలను తీరుస్తున్నాయి. వీటిలో పవర్‌ట్రాక్ బ్రాండ్ అనేది తక్కువ ఖర్చుతో కూడిన వాల్యూ మరియు మాస్ సెగ్మెంట్ విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ బ్రాండ్ కింద వివిధ రకాల వ్యవసాయ పనులకు ఉపయోగపడే ట్రాక్టర్లను కంపెనీ అందిస్తోంది. వరి సాగు అవసరాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ శౌర్య సిరీస్ ట్రాక్టర్లు బురద మరియు నీరు నిలిచిన మాగాణి పొలాల్లో ఎంతో సమర్థవంతంగా పనిచేస్తాయి. ఈ ప్రారంభోత్సవం గురించి ఎస్కార్ట్స్ కుబోటా చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ నందా మాట్లాడుతూ "ఎస్కార్ట్స్ కుబోటా తదుపరి దశ వృద్ధికి దక్షిణ భారత దేశం ఎంతో కీలకం. నాణ్యమైన మరియు నిర్దిష్ట అవసరాలకు తగిన ఉత్పత్తుల ద్వారా మేం ఈ ప్రాంతంలో మా ఉనికిని మరింత బలోపేతం చేసుకుంటున్నాం. వరి సాగు మార్కెట్‌లో తమ పట్టును పెంచు కోవడానికి మరియు ప్రాంతీయంగా విస్తరించడానికి శౌర్య సిరీస్ లాంచ్ తమ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది" అని ఆయన తెలిపారు. డెప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అకిరా కాటూ(కూనిఅతీఖు ఖఫ్శీ) మాట్లాడుతూ తమ ఉత్పత్తుల అభివృద్ధి అనేది సాధారణ ప్లాట్‌ఫారమ్‌ల కంటే క్షేత్రస్థాయి పరిస్థితుల ఆధారంగానే మొదలవుతుందని పేర్కొన్నారు. దక్షిణ భారత మార్కెట్లలోని వరి సాగు మరియు మాగాణి భూముల్లో అత్యంత కఠినమైన పనులను కూడా నమ్మకంతో పూర్తి చేసేలా శౌర్య సిరీస్‌ను ప్రత్యేకంగా రూపొందించినట్లు ఆయన వివరించారు. హోల్ టైమ్ డైరెక్టర్ మరియు సీఎఫ్ఓ భరత్ మదన్ మాట్లాడుతూ ఈ కొత్త శ్రేణి పరిచయం ద్వారా దక్షిణ భారత మార్కెట్లలోని వరి సాగు విభాగంలో తమ భాగస్వామ్యం మరింత బలపడుతుందని విశ్వసిస్తున్నట్లు చెప్పారు. మరియు ప్రాంతాల వారీగా తమ ట్రాక్టర్ పోర్ట్ ఫోలియో కూర్పు మెరుగుపడుతుందని తెలిపారు. మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా స్థిరత్వాన్ని కొనసాగించడానికి ఇలాంటి నిర్దిష్ట అవసరాల ఆధారిత విభాగాలపై దృష్టి సారించి విస్తరించడం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. చీఫ్ ఆఫీసర్ – ట్రాక్టర్ బిజినెస్ డివిజన్ నీరజ్ మెహ్రా మాట్లాడుతూ పవర్ ట్రాక్ శౌర్య ప్రత్యేకంగా మాగాణి సాగు కోసం రూపొందించబడిందని తెలిపారు. దీని సులభమైన మలుపులు తిరిగే సామర్థ్యం సీలింగ్ రక్షణ మరియు బహుముఖ పీటీఓ కాన్ఫిగరేషన్లు దక్షిణ భారత మార్కెట్లలోని వరి పండించే రైతుల పని అవసరాలకు అనుగుణంగా ఉన్నాయని ఆయన వివరించారు. పవర్ ట్రాక్ శౌర్య సిరీస్ దక్షిణ భారతదేశంలోని అన్ని అధీకృత పవర్ ట్రాక్ డీలర్‌షిప్‌ల వద్ద అందుబాటులో ఉంటుంది.

# చేతులు మారుతున్న ప్రభుత్వ భూములు

## - డి పట్టా పొంది దర్జాగా అమ్మకాలు, - నిర్మాణాలు జరుగుతున్న స్పందించని రెవిన్యూ అధికారులు



**కొత్తవలస, మార్చి 06 నేటి మనదేశం ప్రతినిధి :** కొత్తవలస మండలం తుమ్మకాపల్లి రెవిన్యూ తుమ్మకాపల్లి పంచాయతీలో విశాఖ అరకు ప్రధాన రహదారికి ఆనుకున్న డి పట్టా భూములను దర్జాగా అమ్ముకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్లల్లో పోగు వేసుకుంటున్నారు వివరాల్లోకి వెళితే తుమ్మకాపల్లి రెవిన్యూ లో రైస్ మిల్ ఎదురుగా ఉన్న డి పట్టా భూమి నిన్న మొన్నటి వరకు నీలగిరి తోటలతో దర్శనమిచ్చేది గాని గత వారం రోజుల నుండి ఆ ప్రాంతంలో చెట్లను తొలగించి అక్రమ నిర్మాణాలకు తరలిపారు ఇప్పటికే సర్వేనెంబర్ 91 లో ఒకటి లో చుట్టూ రాతి కట్టు కట్టి అక్రమ గ్రావెల్ నింపివేయగా 15, 20 రోజుల క్రితం వరకు తుమ్మకాపల్లి విఆర్ఓ గా విధులు నిర్వహించిన సన్యాసినాయుడు చర్యలు తీసుకుంటామని కాలయాపన చేసి ఆక్రమణదాలకు సహకరించారని వదంతులు వినిపిస్తున్నాయి సదరు నిర్మాణాలపై పత్రికా ప్రతినిధి ప్రశ్నించగా ఆ ప్రాంతంలో నిర్మాణం జరపవద్దని ఇప్పటికే చెప్పామని వారిపై చర్యలు తీసుకుంటామని అన్నాక వాయువేగంతో రాతికట్టు నిర్మాణం పూర్తి చేసి ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ సైతం నింపేసి తన పని తాను పూర్తి చేసుకున్నారు ఇదే అదునుగా చూసుకుని దానికి ఎదురు భాగంలో ఇప్పుడు మరో నిర్మాణం సైతం రాతి కట్టు పూర్తి చేసి ఏ అర్ధరాత్రి వేల గ్రావెల్ నింపేందుకు సన్నహాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం విఆర్ఓ ప్రవళికను ఈ ఆక్రమణపై పాత్రికేయులు అడగగా నేను కొత్తగా విజయనగరం నుండి బదిలీపై వచ్చారని ఇంకా తిమ్మగా పెల్లి ఇన్చార్జి విఆర్ఓ గా ఉన్నానని విషయం పూర్తిగా తెలియదని తెలిపారు. ఇవన్నీ చూస్తుంటే రెవిన్యూ అధికారుల హస్తం లేకుండానే ఇవన్నీ జరుగుతున్నాయా అనే సందేహం కలుగుతుంది కొత్తవలస తాసిల్దార్ ఎస్ రామలక్ష్మి వివరణ:- విషయం తన దృష్టికి రాలేదని రేపు ఉదయం స్థానిక అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటానని తెలిపారు

# విజయవాడ ప్రభుత్వ ఐటిఐలో జాబ్‌మేళా

## 9న జరిగే మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**విజయవాడ, మార్చి 06 (నేటి మనదేశమ్) :** ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా- 2026 ను ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు విజయవాడ ప్రభుత్వ ఐటిఐ నందు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా - 2026 లో వివిధ కంపెనీలు హాజరై అర్హులైన ఐటిఐ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అయన తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ లో ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు గత ఏడాది (2025) తుది సంవత్సరం పరీక్షలు వ్రాసిన విద్యార్థులందరూ అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అయన గుర్తు చేశారు. 10వ తరగతి, ఐటిఐ మార్కుల మెమోలు, ఎస్ టి సి సర్టిఫికెట్ లు, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం మొత్తం మూడు సెట్లు జిరాక్స్ కాపీలు ఒరిజినల్ లతో కూడి అభ్యర్థులు మేళాకు తీసుకురావాలని తెలిపారు.

# వేదాన్షికి స్టేట్ వడాకే కరాటే చాంపియన్ షిప్ - 2026 లో సిల్వర్ మెడల్



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, మార్చి 06 :** శ్రీ స్వామి వివేకానంద హై స్కూల్ లో యు కే జి చదువుతున్న విద్యార్థిని వై. వేదాన్షి విశాఖపట్నంలో మార్చి 1వ తేదీన జరిగిన 15 ఏపీ స్టేట్ వడాకే కరాటే చాంపియన్ షిప్ - 2026 లో సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రేణు, కరస్పాండెంట్ దాసరి మురళి కృష్ణ విద్యార్థి యొక్క ప్రతిభ మెచ్చుకొని, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాలెంట్ ఉన్న విద్యార్థులకు తమ స్కూలు ఎప్పుడు ప్రోత్సహిస్తుందని వెల్లడించారు. స్కూల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి: @SCRRailwayIndia
దక్షిణ మధ్య రైల్వే టెండర్ నోటీసుల వివరాలు మా వెబ్‌సైట్‌లో చూడవచ్చు: www.scr.indianrailways.gov.in

టెండర్ నోటీసు

PUB/2056

భారత రాష్ట్రపతి తరపున, 11KV లేదా అంతకన్నా పై స్థాయి 'A' గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ లైసెన్స్ ఉన్న కాంట్రాక్టర్ల నుండి ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నాయి. సౌత్ సెంట్రల్ రైల్వే, వాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి - 521 241లోని చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ యొక్క ఎలక్ట్రికల్ శాఖ క్రింద పేర్కొన్న పనికి సీల్ చేసిన టెండర్లు 30-03-2026, మధ్యాహ్నం 14:45 గంటల వరకు స్వీకరించబడతాయి.

టెండర్ నం.: GR/E.29/1/212 తేదీ: 02-03-2026 పని వివరణ: వాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి (WWS/GTPL) లో ఉన్న ఎలక్ట్రికల్ ఆస్తులను మార్చడం – HT 4-పోల్ నిర్మాణాలను వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్స్ మరియు ప్రొటెక్టివ్ రిలే మెకానిజం తో ప్రతిస్థాపించడం. పరిమాణం: 01 పని పూర్తి కాలం: 6 నెలలు టెండర్ విలువ: రూ. 70,63,768.34 (ఏడు కోట్లు, అరవై మూడు వేల, ఏడు వందల అరవై ఎనిమిది రూపాయలు మరియు 34 పాయిస్ మాత్రమే) బిడ్ సెక్యూరిటీ / Earnest Money: రూ. 1,41,300/- (ఒక లక్ష, నలభై ఒక వేలు, మూడు వందల రూపాయలు మాత్రమే) టెండర్ పత్రాల ఖర్చు: ఉచితం ఆఫర్ వాలిడిటీ: టెండర్ తెరవబడిన తేదీ నుండి 60 రోజులు టెండర్ రకం: వర్క్స్ టెండర్ (IRGCC-2022 నిబంధనల కింద) టెండర్ విధానం: ఓపెన్ టెండర్ సింగిల్ ప్యాకెట్ సమాన స్వభావం గల పని: వర్తిస్తుంది బిడ్ సమర్పణ చివరి సమయం: 30-03-2026, మధ్యాహ్నం 15:00 గంటలకు బిడ్ తెరవబడే సమయం: 30-03-2026, మధ్యాహ్నం 15:15 గంటలకు టెండర్ డాక్యుమెంట్ మరియు సవరణలు (Corrigendum): టెండర్ పత్రాలు మరియు ఏవైనా మార్పులు/సవరణలు కోసం http://www.ireps.gov.in ను సందర్శించండి.

టెండర్ తెరవబడే తేదీ ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించబడితే, టెండర్లు తదుపరి పని దినంలో అదే సమయానికి తెరవబడతాయి.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, వాగన్ వర్క్ షాప్ / గుంటుపల్లి

A2609

టెండర్‌కు సంబంధించిన మరిన్ని నిబంధనలు / వివరాలు తెలుసుకోవడానికి మరియు టెండర్ పత్రాలు డౌన్‌లోడ్ చేసుకోవడానికి దయచేసి క్రింది వెబ్‌సైట్లను సందర్శించండి: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## ఈ యుద్ధం ముగిసేదెలా ?

పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనికితోడు ఇది మూడో ప్రపంచ యుద్ధంగా మారబోతుందా అన్న భయాలు వెల్లడవుతున్నాయి. ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాల దూకుడు తగ్గడం లేదు. ప్రతిగా ఇరాన్ కూడా విధ్వంసం సృష్టిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఇరాన్‌ను అమెరికా తక్కువ అంచనా వేసినట్లుగా అర్థం అవుతోంది. మరోవైపు యుద్ధాన్ని ఆపాలని చైనా, రష్యాలు రంగంలోకి దిగాయి. ఇరాన్‌కు ఈ రెండు దేశాలు మద్దతు ప్రకటించాయి. దీంతో ఏం జరగబోతుందో అన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది. తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుంది. దీనిపై ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహన ఉండివుంటుది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది. ఈ యుద్ధంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా రంగంలోకి దిగడంతో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ భయాలు కనపడుతున్నాయి. ఇదే సమయం లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరిన్న భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటించారు. యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు. ఎనిమిది అరబ్దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడు తున్నాయి. ఇరాన్ అమెరికాతో రాజీ చర్చల కోసం ఏవిధంగానూ ప్రయ త్నించడం లేదు. మరోవైపు హర్మ్యూజ్ జలసంధి మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.

## యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం

- అసలు యుద్ధం మొదలయ్యిందే ఇప్పుడు
- అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సేథ్ స్పష్టం

వాషింగ్టన్ : ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదే లేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సేథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోం దన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అను కుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట వ్యవధిలోనే 2వేల పౌండ్ల బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చేసుకోలేక పోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సేథ్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# స్వామి వారి ప్రసాదంలో నెయ్యి నాణ్యతపై సందేహాలు

- వైసీపీ హయాంలో టెండర్ మాఫియా
- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**అనంతగిరి, మార్చి 06 (నేటి మనదేశమ్) :** అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం: అనంతగిరి మండలం టోకూరు పంచాయతీలో విలేకర్లతో మాట్లాడిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, వైసీపీ ప్రభుత్వ హయాంలో స్వామి వారి ప్రసాదానికి ఉపయోగించే నెయ్యి కొనుగోలు వ్యవహారంలో అనేక అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. టీటీడీకి సరఫరా చేసే నెయ్యి టెండర్ ప్రక్రియలో నిబంధనలు మార్చి కొన్ని ప్రైవేట్ కంపెనీలకు అను కూలంగా చర్యలు తీసుకున్నారని ఆయన విమర్శించారు. ప్రారంభంలో కఠిన నిబం ధనలు పెట్టినా, తర్వాత వాటిని సడలించడం ద్వారా అనుభవం లేని సంస్థలకు కూడా టెండర్లు దక్కేలా చేశారని తెలిపారు. 2019--24 మధ్య టీటీడీకి సరఫరా చేసిన నెయ్యి నాణ్యతపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నా యని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఇటీవల చీఐఐదీ ద్వారా పరీక్షించిన నమూనాల్లో నెయ్యిలో ఇతర కొవ్వులు కలిసినట్లు అనుమానాలు వ్యక్తమైనట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన స్వామి వారి ప్రసాదం విషయంలో ఇలాంటి ఘటనలు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచా రణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు సాయిరాం, రాష్ట్ర లేబర్ బోర్డు సభ్యులు జోగులు, పార్లమెంట్ మాజీ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, మాజీ మండల అధ్య క్షులు అంటి పర్తి బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, వీరమళ్ళ శివశంకర్రావు,(భీంపోలు శివ,) సమర్థి దొన్ను, నిర్మల, దయానిధి, సుందర రావు, మాంద్య గురు స్వామి, గంగులు యువ నాయకుడు మఠం శ్యామ్, రవీంద్ర బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీల నియామకం ప్రక్రియ వేగవంతం



**భీమునిపట్నం మార్చి 06 నేటి మనదేశమ్ :** విజయనగరం జిల్లా అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాస్ రావు (చిన్న శ్రీను) ఆదేశాల మేరకు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో బూత్ కమిటీల ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తున్నామని భీమిలి నియోజకవర్గ బూత్ కమిటీ ఇన్చార్జి శిల్లా వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 4వ వార్డు కార్పొరేటర్ దౌలిపిల్లి కొండబాబు ని కలిసి బిఎల్ఎ ఫామ్స్ అందజేశారు..గత 2024 ఎన్నికలకు భీమిలి నియోజకవర్గంలో 349 బూతులు ఉండగా.. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు 361 బూతులు అవ్వ నున్నాయని.. కావున నూతనంగా నియమింపబడిన మండల మరియు వార్డు బూత్ కమిటీ అధ్యక్షులు అందరూ బాధ్యతతో ప్రతి బూత్ కు అధ్యక్షులను నియమించి బి ఎల్ ఎ -2 ఫామ్స్ నింపి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలని కోరారు.

# కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం



**కొయ్యూరు, మార్చి 06 నేటి మనదేశం :** మహిళా సాధికారత వారోత్సవాల సంద ర్భంగా, కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు,స్థానిక పోలీస్ స్టేషన్‌కు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల బాధ్యతలు ప్రజా సమస్యలపై పరిష్కారం , అవగాహన, కల్పించారు. అదేవిధంగా పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, కమ్యూనికేషన్ పరికరాలు మరియు వాహనాల గురించి విద్యార్థులకు చూపించి వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం ఎలా పనిచేస్తుందో కూడా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలో, వివరించారు. అలాగే విద్యార్థులు చదువులో రాణిస్తూ భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని, పోలీస్ శాఖలో చేరి దేశ సేవ చేయాలని కొయ్యూరు ఎస్ ఐ. కిషోర్ వర్మ, కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సీ ఐ, శ్రీనివాస్ రావు,మరియు ,పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. పోలీస్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**విజయనగరం, మార్చి 06 (నేటి మనదేశమ్) :** 6వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున మరుపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. గజపతినగరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదమానాపురం గ్రామానికి చెందిన రౌతు ధనుంజయ నాయుడు (23) పెదనాన్న కుమార్తె వివాహం శుక్రవారం విజయనగరంలో జరగనుంది. ఏర్పాట్లను పరిశీలించడానికి ధనుంజయ నాయుడు మరో ముగ్గురు యువకులతో కలిసి యజమానాపురం నుంచి విజయనగరం వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో మరుపల్లి గ్రామం వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ధనుంజయనాయుడు అక్కడిక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులన గజపతినగరం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం విజయనగరం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణ మన బాధ్యత

- ఎకో క్లబ్ లు బలోపేతంగా పని చేయాలి
- మట్టి పాత్రలో జీవులకు నీరు ఏర్పాటు చేయాలి
- రేపటి పౌరులు పర్యావరణ హితంగా జీవించాలి
- పి.నీలకంఠ, ఎపి స్టేట్ కోఆర్డినేటర్, నేషనల్ గ్రీన్ కార్ప్స్




**విశాఖపట్నం,మార్చి 06 (నేటి మన దేశమ్) :** జీవవైవిధ్య పరిరక్షణ మన బాధ్యత అని నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఎపి స్టేట్ కోఆర్డినేటర్ పి. నీలకంఠ పిలుపునిచ్చారు. ఏలూరు ఎస్ వి ఎస్ విడి మున్సిపల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం ఎన్ జి సి ప్రాంతీయ కార్యశాల నిర్వహించారు. ఇందులో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం ద్వారా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ధాన్యం కంకులు కుచ్చులు, తోరణాలు తయారీ శిక్షణ ఇచ్చారు, అలాగే గోడ పత్రిక తొ ప్రదర్శన నిర్వహించారు. అలాగే చింతలపూడి ఉన్నత పాఠశాల హెచ్ ఎం భారతి, విద్యార్థులు తయారు చేసిన క్రాఫ్ట్ వర్కులు ఎగ్జిబిషన్ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎకో క్లబ్ లు బలోపేతంగా పని చేయాలి అని కోరారు. ఈ వేసవిలో పక్షులు, ఇతర మూగ జీవాల కోసం మట్టి పాత్రలో నీరు ఏర్పాటు చేయాలి అని కోరారు. రేపటి పౌరులు పర్యావరణ హితంగా జీవించే విధంగా శిక్షణ ఇవ్వాలి అని కోరారు. ప్రతి పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించాలని కోరారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ ముద్రించిన ఎన్విరాన్మెంటల్ కాలమానిని ప్రతి ఎన్ జి సి గ్రీన్ టీచర్ సద్వినియోగం చేసుకోవాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరం అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త స్వర్ణ వెంకటేశ్వరరావు, హెచ్ ఎం కుటుంబ రావు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు విభిన్న అంశాల గురించి వివరించారు.

# పెరటికోళ్లు 45 యూనిట్లు పంపిణీ



**కొత్తవలస, మార్చి 06 నీటి మనదేశం ప్రతినిధి :** కొత్తవలస మండల సమాఖ్య ఏపీఎమ్ఓ ఆకివరపు వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు పెరటికోళ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరటి కోళ్ల పంపిణీలో భాగంగా (సోనాలి) మండలం మొత్తం 45 యూనిట్లు మంజూరైనవి. ఒక్కొక్క యూనిట్ విలువ రూ. 4,500/- కాగా ఒక యూనిట్ లో 3 మగ, 8 ఆడ (ఒక కోడి 1.3 కేజీలు) కోళ్లు ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇవ్వడం జరిగిందని . వీటిని ఇంటి పరిసర ప్రాంతాలలో పెంచుకొని, వాటి వలన ఉత్పత్తి అయ్యే గ్రుడ్డులు తినడం మరియు అమ్మకం వలన మంచి పోషకాలతో కూడిన ఆహారం కుటుంబ సభ్యులకు అందుత యని దీనివలన ఆ కుటుంబ మంచి ఆరోగ్య కలిగి,రోగాల బారిన పడకుండ, అంతే కాకుండా లబ్ధిదారుల కుటుంబాలకు ఆదాయ మార్గాలవైపు పయనించడానికి దోహద పడతాయని ఎపిఎం తెలిపారు.లి ఈ యూనిట్ రూ. 4,500/- లోనే 11 కోళ్లు, కోళ్లకు 20 కేజీలు మేత 20 రోజులకు, మందులు 2 నెలలకు సరిపోయే విధంగా ఇవ్వడం జరుగుతోందని అన్నారు లబ్ధిదారుల ప్రతి ఒక్కరు ఆదాయ వనరులుగా మార్చు కుంటారని ఆశిస్తున్నట్లు తెలి

ఈ కార్యక్రమం క్రమంలో సిసి లు భారతి, అప్పలనాయుడు, అప్పలస్వామి, విఓఏ లు పాల్గొన్నారు

# లయన్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో విభాగం ప్రారంభం



**విశాఖపట్నం,మార్చి 06 (నేటి మన దేశమ్) :** లయన్స్ డిస్ట్రిక్ట్ 316ఎ జిల్లా గవర్నర్ లయన్ డి. సూర్యప్రకాష్ (06 విశాఖపట్నం లోని లయన్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో విభాగాన్ని ప్రారంభించారు. రెడ్నం వెంకట అప్పారావు జ్ఞాపకార్థం డాక్టర్ రెడ్నం వెంకట కృష్ణారావు మరియు చంద్రకళ విరాళంగా ఇచ్చిన నాలుగు లక్షల రూపాయల విలువైన జుచీ ఎండోస్కోపీ పరికరాలను కూడా ఆయన ప్రారంభించారు. లయన్స్ క్లబ్ విశాఖపట్నం నార్త్ ఈస్ట్ సీనియర్ సభ్యుడు లయన్ వుప్పల ఆనందం ఈ ప్రాజెక్టును సమన్వయం చేశారు. దాతలను ప్రోత్సహించి, ఈ ప్రాజెక్టును అమలు చేసినందుకు దాతలు మరియు విశాఖపట్నం నార్త్ ఈస్ట్ లయన్స్ క్లబ్ సభ్యులకు, ముఖ్యంగా లయన్ వుప్పల ఆనందం మరియు లయన్ డి. శ్రీరామ మూర్తికి ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వెలగపూడి ఉమా మహేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆధునిక పరికరం ద్వారా చెవి ముక్కు మరియు గొంతుకు సంబంధించిన అన్ని సమస్యలను గుర్తించి చికిత్స అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఆసుపత్రి జుచీ హెడ్ మరియు నెక్ సర్జన్ డాక్టర్ ఎస్. సుశ్రుత ఈ పరికరాల ఉపయోగాన్ని ప్రదర్శించి వివరించారు. మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ పాత్రో, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ ప్రసాద్, రీజియన్ చైర్‌పర్సన్ లయన్ దుర్గా ఆనంద్, జోన్ చైర్‌పర్సన్ లయన్ కె. సత్యనారాయణ, లయన్ వీరభద్రరావు, ఆసుపత్రి వైద్య మరియు వైద్యేతర సిబ్బంది మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. లయన్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధికి లయన్ వుప్పల ఆనందం చురుకైన భాగస్వామ్యం మరియు మద్దతు ఇచ్చినందుకు జిల్లా గవర్నర్, మేనేజింగ్ ట్రస్టీ మరియు ఇతర సభ్యులు వారిని అభినందిస్తూ సన్మానం చేసారు. దాతలను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ ప్రాజెక్టులకు కూడా మద్దతు ఇస్తానని వుప్పల ఆనందం ప్రకటించారు.

# భోజనం చేసిన వెంటనే చేసే ఈ తప్పులు బరువు పెరగడానికి దారితీస్తాయి



బరువు పెరగడానికి, మనం తినే ఆహారం మరియు త్రాగే పానీయం మాత్రమే కాకుండా, తినడం తరువాత చేయగలిగే అనేక చిన్న అలవాట్లను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది బరువు పెరగడంతో చాలా ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి అలాంటి పద్ధతులకు దూరంగా ఉండటం మంచిది. కాబట్టి ఈ వ్యాసంలో భోజనం తర్వాత చేయకూడని కొన్ని విషయాలు మీకు చెప్తాము. భోజనం తిన్న తర్వాత ఈ పద్ధతులు బరువు పెరగడానికి దారితీస్తాయి. అవి ..

**పండ్ల తినడం :**

భోజనం తర్వాత పండును అతిగా తినకండి. ఇది ఆహారాన్ని గ్రహిస్తుంది. పండ్లను వెంటనే తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కాబట్టి భోజనం తిన్నవెంటనే పండు తినవద్దు.

**ధూమపానం:**

చాలా మందికి భోజనం తిన్న వెంటనే ధూమపానం అలవాటు ఉంటుంది. కానీ ఇది మంచిది కాదు. ఇలా చేయడం వల్ల మీ



బరువు పెరుగుతారు. అదనంగా, సిగరెట్లలో క్యాన్సర్ కారకాలు ఉంటాయి, ఇవి గౌట్(ప్రేగు) ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి.

**నిద్ర:**

సాధారణంగా భోజనం తర్వాత అందరూ బెడ్ మీదకి వాలిపోతారు. కానీ ఇది తప్పు. మీరు భోజనం చేసిన వెంటనే నిద్రపోతే, కడుపు ద్వారా ఉత్పత్తి అయ్యే జీర్ణ రసాలు పెరుగుతాయి, గుండెల్లో మంటను కలిగిస్తాయి, ఇది జీర్ణక్రియను మరింత తీవ్రతరం చేస్తుంది. కాబట్టి భోజనం చేసిన వెంటనే నిద్రపోకండి.

**స్నానం:**

భోజనం తర్వాత స్నానం చేయడం మానుకోండి. మీరు భోజనం తర్వాత స్నానం చేస్తే, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి రక్తం చర్మానికి వెళుతుంది, ఇది జీర్ణ సమస్యలను కలిగిస్తుంది ఎందుకంటే జీర్ణం

**వ్యాయామం:**

భోజనం తర్వాత వెంటనే వ్యాయామం చేయడం మానుకోండి, ఎందుకంటే ఇది మీ జీర్ణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. మీరు వాంతులు, కడుపు నొప్పి కూడా అనుభవించవచ్చు. భోజనం తర్వాత సూచించే ఏకైక వ్యాయామం వజ్రసనా. ఇది జీర్ణ ప్రక్రియను పరిష్కరిస్తుంది.

**టీ / కాఫీ తాగడం:**

మనలో చాలామంది భోజనం చేసిన వెంటనే టీ లేదా కాఫీ తాగడం ఇష్టపడతారు. ఇది మన ఆరోగ్యానికి చెడ్డది. అవి ఇనుము శోషణను పరిమితం చేసే కొన్ని ఫినోలిక్ సమ్మేళనాలను కలిగి ఉంటాయి. అందువల్ల, భోజనం చేసిన గంట తర్వాత వాటిని త్రాగాలి.

**నీరు త్రాగటం:**

మీరు తిన్న వెంటనే నీరు త్రాగవద్దు. ఇది కడుపులోని ఎంజైములు, రసాల స్రావాన్ని తగ్గిస్తుంది. ఇది ఆమ్లత్వం, మంటకు దారితీస్తుంది, జీర్ణక్రియ కష్టమవుతుంది. భోజనం చేసిన కొంత సమయం తర్వాత మీరు నీరు త్రాగవచ్చు.



# జుట్టు పెరుగుదలకు సహాయపడే ఆముదం నూనె

కాస్టర్ ఆయిల్ (ఆముదం) ఆరోగ్యం మరియు అందం ప్రయోజనాలను అందించే అద్భుతమైన నూనె. ఇది అద్భుతమైన జుట్టు సంరక్షణ పదార్ధం కూడా. ఈ పోషకమైన నూనె త్వరగా చర్మం,జుట్టులోకి కలిసిపోతుంది. జుట్టుకు సంబంధించిన అనేక సమస్యలకు ఇది ఒక పరిష్కారం. మీ జుట్టు రాలడం సమస్యలను పరిష్కరించడానికి మీరు వివిధ రకాలైన జుట్టు పెరుగుదలకు కాస్టర్ ఆయిల్ ను ఉపయోగించవచ్చు. అసంతృప్త కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజాల అధిక సాంద్రతతో, ఈ నూనె చర్మం, జుట్టు కోసం మీరు ప్రయత్నించగల ఉత్తమ నూనె. కాస్టర్ ఆయిల్ సహజంగా జుట్టు సమస్యలకు అనుకూలంగా ఉంటుంది, ఎందుకంటే ఇందులో చాలా పోషకాలు, ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. కాస్టర్ ఆయిల్ చాలాకాలంగా చుండ్రు, జుట్టు రాలడం మరియు బట్టతల మచ్చల కోసం ఉపయోగించబడింది. ఆముదం నూనె చూడటానికి చాలా చిక్కటి ద్రవంలా కనిపిస్తుంది. కానీ కొబ్బరి నూనె, బాదం లేదా జోజోబా నూనె వంటి తేలికపాటి నూనెలతో కలిపినప్పుడు, ఇది జుట్టుకు అద్భుతమైన పోషణను ఇస్తుంది. ఈ వ్యాసంలో మీరు జుట్టు రాలడాన్ని నియంత్రించడానికి కాస్టర్ ఆయిల్‌ను ఉపయోగించే టాప్ 10 మార్గాల గురించి తెలుసుకోండి.

**కాస్టర్ ఆయిల్ యొక్క సౌందర్య ప్రయోజనాలు**

కాస్టర్ ఆయిల్‌లో రిచనోలిక్ ఆమ్లం, అసంతృప్త ఒమేగా -9 కొవ్వు ఆమ్లం ఉంటుంది. ఇందులో 90% రిసినోలిక్ ఆమ్లం ఉంటుంది. ఈ ఆమ్లం నెత్తిమీద, చర్మంలోకి లోతుగా చొచ్చుకుపోతుంది, జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. రిసినోలిక్ ఆమ్లం యొక్క యాంటీ మైక్రోబయల్ లక్షణాలు బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తాయి. మీకు మొటిమల బారిన చర్మం ఉంటే, మీ ముఖం మీద ఆలివ్ ఆయిల్ , కాస్టర్ ఆయిల్ ను అప్లై చేసి ఉదయం శుభ్రం చేసుకోండి. చుండ్రును ఎదుర్కోవడంలో కాస్టర్ ఆయిల్ కూడా ప్రభావవంతంగా ఉంటుంది.

**జుట్టును బలపరుస్తుంది**

కాస్టర్ ఆయిల్ వాడకం మీకు అందమైన చర్మాన్ని ఇస్తుంది. మీరు బాదం నూనెను కలపవచ్చు, మాయిశ్చరైజర్‌గా ఉపయోగించవచ్చు. కాస్టర్ ఆయిల్ అద్భుతమైన హ్యూమెక్టాంట్. ఇది చాలా తేమ లక్షణాలను కలిగి ఉంది. అందువల్ల, ఇది జుట్టును బలోపేతం చేస్తుంది, జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. కాస్టర్ ఆయిల్ మీ నెత్తికి రక్త ప్రసరణను పెంచుతుంది, జుట్టు కుదుళ్లకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది.

**కెరాటిన్ పెంచుతుంది**

కాస్టర్ ఆయిల్ నెత్తిలోని సహజ నూనెలను నియంత్రించడంలో , రసాయనాల వల్ల కలిగే నష్టాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. వివిధ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న కాస్టర్ ఆయిల్, బలమైన , మృదువైన జుట్టును సాధించడంలో మీకు సహాయపడుతుంది. దీని యాంటీఆక్సిడెంట్లు నెత్తి , హెయిర్ ఫోలికల్స్ లో కెరాటిన్ స్థాయిని పెంచడంలో కూడా ప్రభావవంతంగా ఉంటాయి.

**జుట్టు రాలడానికి కాస్టర్ ఆయిల్ ఎలా వాడాలి**

1 స్పూన్ కాస్టర్ ఆయిల్ మరియు 1 స్పూన్ ఆలివ్ ఆయిల్ కలపండి మరియు వారానికి రెండుసార్లు మీ నెత్తికి మసాజ్ చేయండి.

1 టీస్పూన్ కాస్టర్ ఆయిల్, 1 టీస్పూన్ కొబ్బరి నూనె , 2 విటమిన్ ఇ టాబ్లెట్లను కలపండి , జుట్టు రాలకుండా ఉండటానికి దీనిని వర్తించండి.

**జుట్టు రాలడానికి కాస్టర్ ఆయిల్ ఎలా వాడాలి**

2 స్పూన్ల ఆలివ్ ఆయిల్, 8 స్పూన్ పిప్పరమింట్ ఆయిల్ ం 1 స్పూన్ కాస్టర్ ఆయిల్ వేసి చర్మం, జుట్టు మీద రాయండి. గంట తర్వాత శుభ్రం చేసుకోండి.

2 టేబుల్‌స్పూన్ల ఉల్లిపాయ రసం, 2 టేబుల్‌స్పూన్ల ఆముదం నూనె వేసి 2 విటమిన్ ఇ మాత్రలు కలపండి. ఈ మిశ్రమాన్ని నెత్తిమీద పత్తి వస్త్రంతో అప్లై చేసి గంట తర్వాత శుభ్రం చేసుకోవాలి.

**జుట్టు రాలడానికి కాస్టర్ ఆయిల్ ఎలా వాడాలి**

2 స్పూన్ల ఆలివ్ ఆయిల్, 8 స్పూన్ పిప్పరమింట్ ఆయిల్ 1 స్పూన్ కాస్టర్ ఆయిల్ వేసి చర్మం, జుట్టు మీద రాయండి. గంట తర్వాత శుభ్రం చేసుకోండి.

2 టేబుల్‌స్పూన్ల ఉల్లిపాయ రసం, 2 టేబుల్‌స్పూన్ల ఆముదం నూనె



వేసి 2 విటమిన్ ఇ మాత్రలు కలపండి. ఈ మిశ్రమాన్ని నెత్తిమీద పత్తి వస్త్రంతో అప్లై చేసి గంట తర్వాత శుభ్రం చేసుకోవాలి.

**జుట్టు రాలడానికి కాస్టర్ ఆయిల్ ఎలా వాడాలి**

జోజోబా ఆయిల్ లేదా అవోకాడో ఆయిల్‌కు 3: 1 నిష్పత్తిలో కాస్టర్ ఆయిల్ వేసి బాగా కలపాలి. మీ జుట్టు , నెత్తిమీద రాయండి.

1 స్పూన్ అల్లం రసంతో 2 స్పూన్ కాస్టర్ ఆయిల్ కలపండి. పత్తి వస్త్రంతో నెత్తిపై రాయండి. గంట తర్వాత శుభ్రం చేసుకోండి.

**జుట్టు రాలడానికి కాస్టర్ ఆయిల్ ఎలా వాడాలి**

కొబ్బరి నూనె, కాస్టర్ ఆయిల్ సమాన మొత్తంలో కలపండి, జుట్టు మీద వర్తించండి. కొబ్బరి నూనెలో లారిక్ ఆమ్లం ఉంటుంది, ఇది నెత్తిమీద సమస్యలను పరిష్కరిస్తుంది, ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అందువల్ల, కాస్టర్ ఆయిల్‌తో కలిస్తే జుట్టుకు ఇది బాగా పనిచేస్తుంది. మీరు ఈ రెండు నూనెలను కొద్దిగా వేడి చేసి జుట్టు , నెత్తిమీద పూయాలి, తరువాత శుభ్రం చేసుకోండి.

**జుట్టు రాలడానికి కాస్టర్ ఆయిల్ ఎలా వాడాలి**

1 స్పూన్ కాస్టర్ ఆయిల్, 1 స్పూన్ నిమ్మరసం, కొద్దిగా తేనె , 2 స్పూన్ విటమిన్ ఇ పిల్ కలపాలి. బాగా కలపండి , ఈ మిశ్రమాన్ని మీ నెత్తికి మసాజ్ చేయండి. దీని తర్వాత మీ జుట్టును ఆవిరి చేయడం కూడా మంచిది. 1 గంట తరువాత, తేలికపాటి షాంపూతో జుట్టును బాగా కడగాలి.



# కూరలు కడగొచ్చు, తరగొచ్చు భద్రం చేయొచ్చు..



కూరగాయలు కనుక తరిగి సిద్ధంగా ఉంటే.. కూర వండటం చాలా సులువు. ఈ తరుగుడు కార్యక్రమమే కొంచెం కష్టమైన వ్యవహారం. ఈమధ్య కాలంలో అధునాతన పరికరాలు వచ్చి.. ఆ పనులను సునాయాసం చేస్తున్నాయి. వాటిల్లో 'మల్టీ ఫంక్షన్ ఫోల్డింగ్ ఛాపింగ్ బోర్డ్' ఒకటి. ఇది కనుక ఉంటే కూరగాయ ముక్కలు చెదిరి పక్కన పడతాయేమో అనే భయం లేకుండా చకచకా తరిగేయొచ్చు. కింద ఉన్న బాస్కెట్ కూరగాయలను శుభ్రం చేయడానికీ, తరిగిన ముక్కలు వేయడానికీ కూడా ఉపయోగపడుతుంది. పనవ్వగానే మడిచే వీలూ ఉన్నందున.. ఎక్కువ స్థలం ఆక్రమించదు. దళసరిగా ఉన్న ఈ సాధనం ఎక్కువ కాలం మన్నుతుంది. తరిగే పని లేదంటే పంచదార లాంటివి ఇందులో నిల్వ చేసుకోవచ్చు. ఈ మల్టీ ఫంక్షన్ ఫోల్డింగ్ ఛాపింగ్ బోర్డ్ కడగటమూ, ఆరబెట్టడమూ కూడా సులువే.

# గరంమసాలా రుచిగా ఎలా చేయాలి?



మా ఇంట్లో వారంలో రెండు మూడుసార్లు మాంసాహారం వండటం తప్పనిసరి. కూర వండిన ప్రతీసారి మార్కెట్‌లో దొరికే గరంమసాలా వేస్తున్నా. ఆ రుచి నాకు అంతగా నచ్చట్లేదు. ఈ మసాలాను ఇంట్లోనే రుచిగా, సువాసనభరితంగా ఎలా తయారు చేసుకోవాలి?


మాంసాహార వంటకాల్లో వేసుకునే గరంమసాలాను ఇంట్లోనే అద్భుతమైన రుచితో తయారు చేసుకోవచ్చు. దీనికోసం... అర కప్పు ధనియాలు, పావు కప్పు జీలకర్ర, రెండు పెద్ద చెంచాల చొప్పున యాలకులు, సోంపూ, లవంగాలుబీ పెద్ద చెంచాడు నల్ల మిరియాలు, పొడుగాటి దాల్చిన చెక్కలు రెండు, 20 గ్రాముల జాజికాయ, అనాసపువ్వు, మూడు జాపత్రి పోగులు అవసరమవుతాయి.మసాలా దినుసులన్నింటినీ మొదట ఎండలో ఆరబెట్టాలి. ఆ తర్వాత పొడి వస్త్రంతో తుడిచి శుభ్రం చేసుకోవాలి. పొయ్యి వెలిగించి పెనం పెట్టి యాలకులు,

అనాసపువ్వు, జాజికాయ, దాల్చిన చెక్క, లవంగాలు, మిరియాలు వేసి చిన్న మంటపై కమ్మటి వాసన వచ్చేవరకు వేయించాలి. ఆ తర్వాత చల్లార్చుకోవాలి. ఇదే విధంగా ధనియాలు, జీలకర్ర సోంపునూ విడివిడిగా వేయించి చల్లార్చి పెట్టుకోవాలి. ఇప్పుడు అన్నింటినీ మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి. దీన్ని గాలి చొరబడని డబ్బాలో వేసి భద్రపరుచుకుంటే సరి.



**జాగ్రత్తలు.. :** మసాలా చాలా రుచిగా రావాలంటే అన్ని దినుసులను కొలిచి తీసుకోవడం మంచిది. పదార్థాలన్నీ పూర్తిగా చల్లారిన తర్వాతే పొడి చేసుకోవాలి. దాల్చిన చెక్కలో ప్రత్యేక రకం చాలా సువాసనలతో ఉంటుంది. సాధ్యమైనంత వరకు ఆ రకాన్నే వాడటం మంచిది. పచ్చి యాలకులు అంటే ఆకుపచ్చని ఇలాచీ వాడితే బాగుంటుంది. చాలామంది నల్ల యాలకులనే గరంమసాలా తయారీలో వాడుతుంటారు. ఇవి చాలా ఘాటుగా ఉంటాయి. అంత ఘాటు ఇష్టం లేనివారు వాటిని తగ్గించుకోవచ్చు లేదా పూర్తిగా వేసుకోకుండా వదిలేయొచ్చు. యాలకుల్లో అన్నీ పచ్చివే కాకుండా కొన్ని నల్లవి కూడా కలపొచ్చు. మసాలా దినుసులు వేయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. పెద్దమంటపై వేయిస్తే మాడిపోయి రంగు, రుచీ రెండూ మారిపోతాయి. కొన్ని ప్రాంతాల్లో గరంమసాలాలో అల్లం పొడి కూడా కలుపుతారు. ధనియాలు మరీ ఎక్కువ తీసుకుంటే మసాలా వాసన తక్కువగా ఉంటుంది. దినుసులు ఎక్కువ మొత్తంలో తీసుకుంటే ఘాటు పెరిగి రుచి పాడవుతుంది.

# పాదాలకు మసాజ్ చేయడం వల్ల అద్భుత ప్రయోజనం?



మీ శరీరం తరచుగా డీహైడ్రేషన్ కు గురి అవుతుంటే, వెంటనే మీ రక్తపోటును చెక్ చేయించండి. ఎందుకంటే తక్కువ రక్తపోటు వివిధ కారణాలను కలిగిస్తుంది. రక్తపోటు తక్కువగా ఉంటే తిన్న తరువాత గుండె మరియు మెదడు రుగ్మత మరియు నాడీ వ్యవస్థ దెబ్బతింటుంది. కాబట్టి, తక్కువ రక్తపోటు ఉన్నవారు రోజూ పడుకునే ముందు మీ పాదాలకు 10 నిమిషాలు మసాజ్ చేయండి. తద్వారా శరీరంలో రక్త ప్రవాహం సమానంగా ఉంటుంది, ఇది ప్రశాంతంగా నిద్ర పోవడానికి దారితీస్తుంది మరియు రక్తపోటు స్థిరంగా ఉంటుంది

కీళ్ల నొప్పి ఏ ఇతర ఔషధాలకన్నా, కీళ్ల నొప్పులకు తక్షణ ఉపశమనం కలిగించడానికి సాధారణ ఆయిల్ మసాజ్ సరిపోతుంది. ప్రభావిత ప్రదేశంలో పాదాలపై నూనెను మసాజ్ చేయడం ద్వారా నొప్పుల నుండి ఉపశమనం పొందవచ్చు. కొద్దిగా వెచ్చని నూనెతో మసాజ్ చేయడం మంచిది. ఎముక క్షీణత ఉన్నవారికి, ఆయిల్ మసాజ్ చేయడం మంచిది. అందువల్ల శిశువులకు ఆయిల్ మసాజ్ ఇవ్వాలి. చివరి రుతుస్రావం ముందు లక్షణాలు కొంతమంది మహిళలకు రుతుస్రావం ముందు వచ్చే కొన్ని నొప్పులకు మందులు ఉండవు. అలాంటి నొప్పిని అనుభవించే మహిళలు ఖచ్చితంగా మందులను వాయిదా వేసుకోవాలి మరియు మంచి భోజనం మరియు కొద్దిగా బాడీ మసాజ్ చేయాలి. అటువంటి సందర్భాలలో మంచి ఫుట్ మసాజ్ అన్ని ఆందోళన మరియు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది.

రక్త ప్రవాహం రక్తం ప్రాధమిక పని ఏమిటంటే, శరీరంలో అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను తీసుకెళ్లడం, ప్రోటీన్‌లను వాటి భాగాలలోకి చేర్చడం మరియు విషాన్ని(వ్యర్థాలను) తొలగించడం. అందువల్ల, సమతుల్య రక్త ప్రవాహం అవసరం. అందుకే రాత్రి పడుకునే ముందు పాదాలకు మసాజ్ చేయమని అంటారు. ఫలితంగా, రక్త ప్రవాహాన్ని తగ్గించవచ్చు మరియు ఒత్తిడిని తొలగించవచ్చు.

సమతుల్య రక్త ప్రవాహాన్ని నిర్వహించడం మరియు కండరాల నొప్పులను తొలగించడం చాలా అవసరం కాబట్టి నిద్రవేళకు ముందు మసాజ్ చేయడం మర్చిపోవద్దు.

ఎక్కువ పని, శారీరక శ్రమ ఎక్కువైతే అందుకు ఏకైక సూచికగా శారీరక నొప్పి, అనారోగ్యం, అలసట, నిరాశ మొదలైన వాటికి కొరత ఉండదు. మీరు వారానికి ఒక రోజు సెలవు తీసుకుంటే, మీరు ప్రశాంతంగా నిద్రపోతారు. కాబట్టి వారానికి ఒకసారి నూనెతో బాడీ మసాజ్ చేసి స్నానం చేయాలని, కాసేపు వ్యాయామం చేయాలని సూచించారు. తలపై నూనె రుద్దడం వల్ల తలనొప్పి, ఒత్తిడి మరియు శరీర అలసట నుండి ఉపశమనం లభిస్తుంది. మీరు పాదానికి మసాజ్ చేస్తే, అది కూడా శరీరానికి చాలా ప్రయోజనాలను కలిగిస్తుంది. అవును. రోజువారీ పనులు చేసేవారు వివిధ వ్యాధులపై సులభంగా దాడి చేస్తారు. అలాంటి వారు రోజూ పాదాలకు మసాజ్ చేసి నిద్రపోవడం ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చు.

నేచురోపతిక్ వైద్యుడు. నీలోఫర్ ఉస్మాన్ ఖాన్ ప్రకారం, ప్రతి రాత్రి పడుకునే ముందు 10 నుండి 15 నిమిషాలు పాదాలకు మసాజ్ చేయడం వల్ల ఏకరీతిగా రక్త ప్రవాహం జరుగుతుంది. పాదాలకు మసాజ్ చేయడం వల్ల మరికొన్ని ఉత్తమ ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి ... తక్కువ రక్తపోటు శరీరం జీవక్రియలు సక్రమంగా జరగాలంటే అందుకు శరీరానికి సరిపడా హైడ్రేషన్ అవసరం. అందుకు సరిపడా నీరు త్రాగాలి.

# రైల్వేజోన్ కార్యకలాపాలు వెంటనే ప్రారంభించాలి

### ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజ శర్మ



**విశాఖపట్నం మార్చి 06 (నేటి మనదేశమ్) :** భవన నిర్మాణాలతో నిమిత్తం లేకుండా విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజ శర్మ డిమాండ్ చేశారు. గురువారం అజశర్మ నేతృత్వంలో వేదిక బృందం విశాఖపట్నం, ముడసర్లోవ ప్రాంతంలో నిర్మిస్తున్న రైల్వే జోన్ భవన నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఈనెల1 నుంచి 5 వరకే ప్రధాన సమస్యల అధ్యయనానికి చేపట్టిన పర్యటనలో భాగంగా 52 ఎకరాలలో నిర్మిస్తున్న రైల్వే జోన్ భవన సముదాయం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనులు ఏదశలో ఉన్నాయి, ఎప్పటిలోగా పూర్తవుతాయనే అంశాలపై ఇంజనీరింగు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ, 2014లో రాష్ట్ర విభజన చట్టంలో విశాఖ రైల్వేజోన్ ఏర్పాటును ప్రకటించగా, పలు ఆందోళనల తర్వాత పదేళ్లకు పనులు మొదలెట్టారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు పూర్తయ్యేందుకు మరో రెండేళ్లయినా పడుతుందన్నారు. అంతవరకు ఆగకుండా రైల్వేజోన్ కార్యకలాపాలను ప్రారంభించాలన్నారు. విశాఖలో రైల్వేకుపెద్ద ఎత్తున భూములు, 700 ఎకరాలు ఖాళీ స్థలాలు, ఖాళీగా డిఆర్ఎం కార్యాలయం కూడా ఉందన్నారు. వాటిల్లో తాత్కాలికంగా జోన్ కార్యకలాపాలను ప్రారంభించి, శాశ్వత భవన నిర్మాణాలు పూర్తయితే అందులోకి మారే అవకాశం ఉన్నందున ఆ దిశగాచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సందర్శనలో కె.సత్యనారాయణ, కె.వెంకటరావు, ఎన్.నాగేశ్వర్రావు, పిట్లా నారాయణమూర్తి, వి.నరేంద్రకుమార్, పి.శంకర్, ఐ,సి.నాయుడు, నాగరాజు పాల్గొన్నారు.

**దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కోవడం తగదు**

ఆనందపురం: గూగుల్ డేటా సెంటర్ పేరుతో దళితుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం సరికాదని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజ శర్మ అన్నారు. గురువారం తర్లువాడ గ్రామాన్నిసందర్శించి గూగుల్ డేటా సెంటర్‌కు కేటాయించిన భూములను వేదిక బృందం పరిశీలించింది. అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అజ శర్మ మాట్లాడుతూ, దళితులకు ఇచ్చిన డిపట్టా భూముల్లో జీడి, మామిడి తోటలు వేసుకుని జీవనోపాధి పొందుతున్న నేపథ్యంలో వాటిని గూగుల్ డేటా సెంటర్‌కు తీసుకోవడం సరికాదన్నారు.250 మంది దళితులు సాగులో ఉన్నప్పటికీ 49 మందికి మాత్రమే పట్టాలు ఉన్నాయని,అయినప్పటికీ సాగుదారులైన దళితులందరికీ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం, ప్యాకేజీ చెల్లించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటైతే పరిసర గ్రామాలను కూడా తరలించే పరిస్థితి రావచ్చన్నారు. భూములు పరిశీలించిన వారిలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక విశాఖ జిల్లా కో కన్వీనర్ కూన వెంకట్రావు, కన్వీనర్ ఎన్ నాగేశ్వరరావు ఉత్తరాంధ్ర జర్నలిస్టుల సంఘం జనరల్ సెక్రెటరీ కె సత్యనారాయణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అంబేద్కర్, సిఐటియు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మణికుమార్ పాల్గొన్నారు

# నెయ్యికల్తీపై వాస్తవాలు వెలుగులోకి రావాలి

### - ఎంత పెద్దవారున్నా శిక్షపడాలి - సినీ నటుడు సుమన్



**తిరుపతి (మంగళం) మార్చి 06 (నేటి మనదేశమ్)** :'తిరుమల స్వామివారి లడ్డూలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిందనే అంశంపై దేశ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు బాధపడుతున్నారు. నేను ఎక్కడికి వెళ్లినా ఇదే అంశాన్ని అడుగుతున్నారు. ఇందులో నిజాలు వెలుగులోకి వచ్చేలా కమిటీ విచారణ జరగాలి. ఎంత పెద్దవారున్నా శిక్షపడాలి అని సినీ నటుడు సుమన్ కోరారు. తిరుపతిలోని తిరు మలనగర్‌లో గురువారం ఆయన నటించిన ధర్మస్థల నియోజకవర్గం సినిమా ప్రమోషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 'వేంకటేశ్వరస్వామిగా నటించిన మీరు లడ్డూ కల్తీ వ్యవహారంపై మీ అభిప్రాయం చెప్పండి' అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన మాట్లాడారు. 'కల్తీ జరిగిందని ఊరికే ఆరోపణలు చేయడం కాదు. దాన్ని నిరూపించేలా బలమైన విచారణ జరగాలి. ఇప్పటివరకు జరిగిన విచారణలో కల్తీ జరిగిందని కొందరు, జరగలేదని కొందరు వాదనలకు దిగుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కోరుతున్నా, ఒక సిన్సియర్ కమిటీని పెట్టండి. బలమైన ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను పెట్టి నిజాలు వెలుగులోకి తేవాలి. కల్తీ జరిగి ఉంటే అందులో ఎంతపెద్ద అధికారి ఉన్నా, నాయకులు ఉన్నా శిక్ష పడేలా చూడాలి. కల్తీకి పాల్పడినవారు మళ్లీ తిరుమల, తిరుపతి దేవస్థానంలో అడుగు పెట్టకుండా చర్యలు తీసుకోవాలి' అని కోరుతున్నానని

# శ్రీకూర్మక్షేత్రంలో డోలోత్సవం



**గార, మార్చి 06 (నేటి మనదేశమ్) :** శ్రీకూర్మక్షేత్రంలో డోలోత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత గోవందరాజస్వామివారిని మేళతాళాలతో తిరువీధిగా డోల మండపానికి అర్చకులు తీసుకెళ్లి అక్కడ ఊయల్లో ఉంచారు. ఈ సందర్భంగా స్వామివారికి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తలు విజయనగర పూసపాటి గజపతుల గోత్రనామాలతో అర్చకులు ప్రత్యేక ఊజలు నిర్వహించారు. అనంతరం స్వామిని భక్తులు ఉత్తరాభిముఖంగా దర్శించు కొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చామర్ల సీతారామ నరసింహాచార్యులు వైదిక కార్య క్రమాన్ని నిర్వహించారు. అలాగే భక్తులకు శ్రీకూర్మం నవజీవన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

# పర్యాటక ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష



**విశాఖపట్నం మార్చి 06 (నేటి మనదేశమ్) :** రాష్ట్ర ప్రభుత్వం సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ సందర్భంగా పర్యాటక రంగంలో కుదుర్చుకున్న 43 ఒప్పందాలను సాధ్యమైనంత త్వరగా కార్యరూపంలోకి తీసుకురావాలని మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఈ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక కమిటీ సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పర్యాటక ప్రాజెక్టుల స్థాపనలో ఎదురవుతున్న అడ్డం కులను వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో అధిగమించాలని సూచించారు. ముఖ్యంగా పర్యాటక ప్రాంతాల్లో నిర్మాణాలకు సంబంధించి నేవీ, ఎయిర్‌పోర్స్ అథారిటీ, జివిఎంసి వంటి సంస్థల నుండి రావాల్సిన అనుమతులు సత్వ రమే మంజూరయ్యేలా చేసి, పెట్టుబడిదారులు పనులు ప్రారంభించేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, జిల్లా పర్యాటక శాఖాధికారి మాధవి, జివిఎంసి, యుసిడి, కెపిఎంజి కన్సల్టెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంధుల పాఠశాలలో సేవా కార్యక్రమాలు




**మధురవాడ, మార్చి 06 (నేటి మనదేశమ్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విభాగం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో గురువారం సాగర్ నగర్‌లోని అంధుబాలికల పాఠశాలలో గీతం ఆర్కిటెక్చర్ డీన్, డైరక్టర్ విభూతి సత్యదేవ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గీతం ఎన్ఎస్ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ మఠ్రి జ్యోతి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొని పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత, సమాజ సంక్షేమం, టెక్నాలజీపై వివరించారు. వివిధ పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహన కల్పించారు. డిజిటల్ టెక్నాలజి గురించి వివరించారు. పాఠశాల విద్యార్థులకు వైద్య శిబిరాన్ని నిర్వహించడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఃగుడ్‌టచ్-బ్యాడ్ టచ్ః అంశాలపై అవగాహన నిర్వహించారు. అంధు విద్యార్థులకు బ్రెయిలీ అక్షరాల ప్యానెల్, చారిత్రక కట్టడాల స్పర్శ నమూనాలు, స్పర్శ మ్యాప్‌లు, చిహ్నాలను ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వయంగా తయారు చేశారు. విద్యార్థుల జ్ఞానేంద్రియ శిక్షణను మెరుగుపరచడానికి కూరగాయల తోట, సెన్సరీ గార్డెన్‌చ చెప్పులు లేకుండా నడిచే సెన్సరీపాత్‌వే ఏర్పాటు చేశారు. గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లును అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయ అభినందించారు కార్యక్రమంలో ఐజిబిసి కోఆర్డినేటర్ దివ్యహరిణి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం : జెసి




**భీమవరం, మార్చి 06 (నేటి మనదేశమ్) :** రబి సీజన్ ధాన్యం కొనుగోలుకు అధికారులు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో గురువారం పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార, రవాణా శాఖలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈనెల 20వ తేదీ తర్వాత రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు, గణపవరం మండలాల్లో ఇకెవైసి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. తేమ శాతం కొలిచే యంత్రాలను క్యాలిబ్రేషన్ పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంక ేటేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎన్.సరోజ, మేనేజర్ ఎమ్‌డి ఇబ్రహీం పాల్గొన్నారు. జిల్లాలోని ఆక్వా రైతుల సమస్యలపై జెసి కలెక్టరేట్‌లో మత్స్య శాఖ, తూనికలు- కొలతలు, కమర్షియల్ టాక్స్, ఎంపెడ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని ఆక్వా రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొందాలని, అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టనున్న జనగణన 2027ను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జెసి సూచించారు. మొదటి దశ 'గృహాల జాబితా, గృహ వసతుల గణన' శిక్షణా కార్యక్రమం మూడవ రోజు ఆయన పాల్గొని శిక్షణ తీరును పరిశీలించారు. అధికారులు వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని,

సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. డిఆర్ఒ బి.శివ న్నారాయణ రెడ్డి, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ బి.రమాదేవి పాల్గొన్నారు.

## అనకాపల్లికి పండుగ శోభ

### భారీ ఎత్తున ఏర్పాట్లు

**అనకాపల్లి మార్చి 06 (నేటి మనదేశమ్)** :స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయం పునర్నిర్మాణ పనులు పూర్తికావడంతో ప్రారంభానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఎనిమిదో తేదీన ఉదయం 10.58 గంటలకు శుభ ముహూర్తంగా వేదపండితులు నిర్ణయించారు. నూకాంబిక అమ్మవారి ప్రధాన ఆలయం పునఃప్రారంభం, రాజగోపురంపై కలశాల ప్రతిష్ఠ, మహాసంప్రోక్షణ, యజ్ఞయాగాదుల వంటి కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పీలా నాగశ్రీను, ఆలయ ఈవో యాళ్ల శ్రీధర్ తెలిపారు. ఆలయంతోపాటు రాజగోపురాన్ని వివిధ రకాల రంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సుమారు 100 అడుగుల ఎత్తున నిర్మించిన రాజగోపురంపై పలు దేవతా మూర్తుల విగ్రహాలను తీర్చిదిద్దారు. మహాసంప్రోక్షణ, యజ్ఞం వంటి కార్యక్రమాల నిర్వహణ కోసం తాటాకు పందిళ్లతో యాగశాలను నిర్మించారు. ఆలయంతోపాటు ప్రాంగణం మొత్తం విద్యుద్దీపాలతో అలం కరిస్తున్నారు. కాగా ఆలయ పునర్నిర్మాణం కోసం సుమారు మూడేళ్ల నుంచి అమ్మవారి మూలవిరాట్‌కు పూజలు నిర్వహించడంలేదు. ఇప్పుడు ఆలయ నిర్మాణం పూరికావడంతో ఆదివారం ఉదయం అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

# ఉత్సాహంగా కబడ్డీ పోటీలు



**పోలాకి, మార్చి 06 (నేటి మనదేశమ్) :** ప్రియా గ్రహారంలో వేంచేసి ఉన్న లలిత త్రిపురాంతకవిశ్వేశ్వరస్వామి, లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్ల దేవస్థానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన డోలోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహంగా సాగాయి. 33 జట్లు పాల్గొన్నాయి. తెలుగుయువత పార్లమెంటరీ యువ నాయకులు మెండ దాసునాయుడు, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, జనసేన నాయకుడు ప్రదీప్‌కుమార్, మెట్ట వైకుంఠరావు, పోలాకి జడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య ఉత్సవాల్లో పాల్గొన్నారు.

సర్పంచ్ బెవరనూకరాజు, మాజీ సర్పంచ్ లావేటి కృష్ణ, ఎంపీటీసీ ప్రసాదరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ పురోహితులు శ్రీనా?థ్‌శర్మ ఆధ్వర్యంలో పుష్పాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు.

# భారతీయ విద్యార్థులకు అంతర్జాతీయ వైద్య విద్య

### - ఐఎస్ఎం ఫోకల్ పాయింట్ లక్ష్యం
### - సంస్థ డైరెక్టర్ సునీత లావణ్య



**విశాఖపట్నం మార్చి 06 (నేటి మనదేశమ్) :** భారతీయ విద్యార్థులకు అంతర్జాతీయ వైద్య విద్యావకాశాలను అందించడమే ఐఎస్ఎం ఫోకల్ పాయింట్ ప్రైవేట్ లిమిటెడ్ లక్ష్యమని డైరెక్టర్, కైట్స్ నోబుల్ స్కూల్ భాగస్వామి, రోటరీ డిస్ట్రిక్ట్ 3020 మహిళా సాధికారత చైర్‌పర్సన్ రొటేరియన్ కె. సునీత లావణ్య అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి ప్రతినిధితో మాట్లాడారు. 2003లో సంస్థను ప్రారంభించినప్పటికీ, పారదర్శకత, నిబద్ధత విద్యార్థికేంద్రిత సేవలతో అభివృద్ధి చెందుతూ 2008లో విశాఖ నగరంలోని అక్కయపాలెం ఎన్‌జివోస్ కాలనీలో అధికారిక కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. కిర్గిజ్‌స్తాన్‌లోని ప్రముఖ వైద్య విశ్వవిద్యాలయం 'ఇంటర్నేషనల్ హయ్యర్ స్కూల్ ఆఫ్ మెడిసిన'?కు అధికారిక అడ్మిషన్ భాగస్వామిగా ఐఎస్ఎం ఫోకల్ పాయింట్ భారతదేశంలో సేవలందిస్తోందని తెలిపారు. స్థానిక యూనివర్సిటీ కార్యాలయం ద్వారా తల్లిదండ్రులకు సమగ్ర కౌన్సెలింగ్, అడ్మిషన్ సహాయం, వీసా గైడెన్స్, విద్యార్థులకు నిరంతర అకడమిక్ మద్దతు అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు సంస్థ మార్గదర్శకత్వంలో ఐదు వేల మందికిపైగా విద్యార్థులు వైద్య విద్యను పూర్తిచేసి డాక్టర్లుగా సేవలందిస్తున్నారని, అందులో దాదాపు 200 మంది పీజీ డాక్టర్లు విదేశాల్లో స్థిరపడి అంతర్జాతీయ ఆరోగ్య రంగంలో ప్రతిష్ఠతో కొనసాగుతున్నారని వివరించారు. ఈ విజయాలు సంస్థ విశ్వసనీయతకు నిదర్శనమని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సందేశమిస్తూ, 'మహిళ చదువుకుంటే ఒక కుటుంబం ఎదుగుతుందని, మహిళ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే సమాజం పురోగమిస్తుందన్నారు. మహిళ బలంగా ఉంటే కుటుంబం, తద్వారా సమాజం బలంగా ఉంటుందన్నారు. మహిళ సాధికారతే దేశాభివృద్ధికి పునాది అని స్పష్టం చేశారు.

# పావలా వడ్డీకే రూ.లక్ష రుణం

### - పిల్లల చదువుకు విద్యాలక్ష్మీ.. పెళ్లికి కళ్యాణలక్ష్మీ - ఈ నెల 8న కొత్త పథకాలు ప్రారంభం

**సంతబొమ్మాళి/ మెళియాపుట్టి, మార్చి 06 (నేటి మనదేశమ్) :** డ్వాక్రా మహిళల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. స్వయంశక్తి సంఘాల్లోని మహిళల పిల్లల విద్య కోసం ఎన్టీఆర్ విద్యాలక్ష్మీతోపాటు కుమార్తె వివాహానికి ఎన్టీఆర్ కళ్యాణ లక్ష్మీ పథకాలు ప్రవేశపెట్టనుంది. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8న ఈ రెండు పథకాలు ప్రారంభించనుంది. కేవలం పావలా(నాలుగు శాతం) వడ్డీతో అర్హతను బట్టి రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు రుణాలు అందజేయనుంది. కనీసం ఆరు నెలల కిందట డ్వాక్రా సంఘంలో చేరి.. గతంలో తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించిన వారికే ప్రాధాన్యమివ్వనుంది. రుణగ్రహీత ప్రమాదవశాత్తు మరణిస్తే.. రుణం మాఫీ చేయనుంది. జిల్లాలో 48,906 మహిళా సంఘాల్లో 5,37,133 మంది సభ్యులు ఉన్నారు. వీరందరికీ అవసరం మేరకు ఈ పథకాల ద్వారా లబ్ది చేకూరనుంది.

## ఆదర్శ కుటుంబంలో అదిరిపోయే ట్విస్టులు



పెద్దగా హడావిడి చేయకుండా, సైలెంటుగా షూటింగ్ జరుపుకుంటున్న క్రేజీ సినిమాల్లో ఆదర్శ కుటుంబం ఒకటి. వెంకటేష్, శ్రీనిధి శెట్టి జంటగా నటిస్తున్న ఈ మూవీకి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. బ్రేకుల్లేకుండా ప్లానింగ్ కు అనుగుణంగా షూట్ చేసేస్తున్నారు. అక్టోబర్ రెండు విడుదలని టార్గెట్ గా పెట్టుకున్నట్టు టాక్ ఉంది కానీ దీన్ని ఇప్పట్లో అధికారికంగా ప్రకటించకపోవచ్చు. వేసవి నుంచి ప్రమోషనల్ అప్డేట్స్ వదలాలని నిర్ణయించుకున్నారట. ఇది పక్కనపెడితే పైకి టైటిల్ సాఫ్ట్ గా ఉన్నా క్యాప్షన్ లో ఉన్న ఏకే 47కు తగ్గట్టు ఇందులో యాక్షన్ ఎలిమెంట్స్ బలంగా ఉంటాయని ఇన్ సైడ్ టాక్. ఇంటర్వెల్ వరకు సరదాగా సాగుతూ, మల్లీశ్వరి -- నువ్వు నాకు నచ్చావ్ తరహాలో ఫన్ నడిపిస్తూ ఒక్కసారిగా ఇంటర్వెల్ బ్లాక్ దగ్గర పెద్ద మలుపు పెట్టారని వినికిడి. ఇక్కడి నుంచి కథా గమనం మారిపోయి మహేష్ బాబు అతడు తరహా ట్రీట్ మెంట్ తో మాటల మాంత్రికుడు మరోసారి తనదైన మార్కు బయటకి తీస్తారని యూనిట్ లీక్. గుంటూరు కారంలో జరిగిన పొరపాట్లకు ఈసారి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా అల వైకుంఠపురములో ప్లస్ అతడుని కలగలిపి దానికి వెంకీ మార్కు టైమింగ్ జోడిస్తే అదే ఆదర్శ కుటుంబం అంటున్నారు. అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా రూపొందుతోందట. ఈ కాంబో కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూసిన మూవీ లవర్స్ కోరికకు అనుగుణంగా పర్ఫెక్ట్ అవుట్ పుట్ వస్తోందని అంటున్నారు. త్రివిక్రమ్ కు ఆదర్శ కుటుంబం బ్లాక్ బస్టర్ కావడం చాలా అవసరం. ఎందుకంటే నెక్ట్స్ ప్లాన్ చేసుకున్న ప్యాన్ ఇండియా మూవీకి బజ్ మరింత పెరగాలంటే దీంతో అదిరిపోయే హిట్టు కొట్టాలి. గాడ్ అఫ్ వార్ (ప్రచారంలో ఉన్న టైటిల్) జూనియర్ ఎన్టీఆరా లేక అల్లు అర్జునా అనే ప్రచారానికి ఇంకా చెక్ పడలేదు కానీ మే నెలలో తారక్ పుట్టినరోజు సందర్భంగా ఒక క్లారిటీ రావొచ్చని అంటున్నారు. యానిమల్, అర్జున్ రెడ్డి ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం సమకూరుస్తున్న ఈ యాక్షన్ కం ఫ్యామిలీ డ్రామాలో మ్యూజిక్ కూడా హైలైట్స్ లో ఒకటిగా నిలుస్తుందట.

## ఆలస్యం అమృతమవుతుందా మహాశయా



విపరీతమైన పోటీలో సంక్రాంతి పండక్కు విడుదలైన భర్త మహాశయులకు విజ్ఞప్తి అద్భుతాలు చేయకపోయినా గత రవితేజ డిజాస్టర్లతో పోలిస్తే బెటరనే స్పందన, వసూళ్లు తెచ్చుకుంది. రాజా సాబ్ ని పక్కనపెట్టి ర్యాంకింగ్ వేసుకుంటే మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, నారి నారి నడుమ మురారి తర్వాతి స్థానాన్ని దక్కించుకుంది. దీన్ని బట్టి ఆడియన్స్ రెస్పాన్స్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. సరే రిజల్ట్ సంగతి పక్కన పెడితే ఒక్క విషయంలో భర్త మహాశయులకు విజ్ఞప్తి రోల్ మోడల్ గా నిలుస్తోంది. అతి ఆలస్యంగా 59 రోజుల తర్వాత మార్చి 13 నుంచి ఓటిటి స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటిదాకా డిజిటల్ లో రాకపోవడం ఆశ్చర్యమే. ఇంత లేట్ వెనుక కారణం నిర్మాణ సంస్థ ఒప్పందం కాదని ఇన్ సైడ్ టాక్. వేర్వేరు రీజన్స్ వల్ల ఓటిటి వైపు నుంచే జాప్యం జరిగిందని అంటున్నారు. అసలే ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చ జరుగుతోంది. టాలీవుడ్ సినిమాలు ఏవైనా థియేటర్, ఓటిటి మధ్య కనీసం ఆరు నుంచి ఎనిమిది వారాల గ్యాప్ ఉండాలనే ప్రతిపాదన మీద నిర్మాతల మండలి సీరియస్ గా విశ్లేషణ చేస్తోంది. సాధ్యాసాధ్యాల గురించి డిస్కషన్లు జరుగుతూనే ఉన్నాయి. ఇలా చేయడం వల్ల చిన్న నిర్మాతలు నష్టపోతారని, పెద్ద ప్రొడ్యూసర్లు సైతం రెవిన్యూలో అధిక భాగం కోల్పోవాల్సి వస్తుందని, ముఖ్యంగా డిజాస్టర్లకు పెద్ద దెబ్బ పడుతుందని రకరకాల అభిప్రాయాలు వినపడుతున్నాయి. ఇలాంటి టైంలో భర్త మహాశయులకు విజ్ఞప్తి లేటుగా ఓటిటి ఎంట్రీ ఇవ్వడం ఆసక్తి రేపుతోంది. ఒకవేళ వ్యూస్ కనక భారీగా వస్తే అదో సానుకూల సంకేతంగా చూడొచ్చు. ఎందుకంటే థియేట్రికల్ గా భారీ వసూళ్లు తేని సినిమా రెండు నెలల తర్వాత కూడా డిజిటల్ లో జనాన్ని ఆకట్టుకుందంటే ఖచ్చితంగా ఆలోచించాల్సిన విషయం అవుతుంది. హిందీ, మలయాళం లాగా మనమూ లేట్ విండో అమలు చేయాలని అగ్ర నిర్మాతలు గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. అసాధ్యం కాదు కానీ అందరికీ ఒప్పించడం పెద్ద సవాల్ లాంటిది. ఏకాభిప్రాయం వస్తే పరిశ్రమకు మంచిదే. కాకపోతే ఓటిటిలు ఎలా రియాక్ట్ అవుతాయనేది చూడాలి.

## 'ఉస్తాద్' తప్పు దిద్దుకున్న బుక్ మై షో



ఒక బ్రేక్ తర్వాత సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చాక వరుసగా రీమేక్ సినిమాలే చేస్తూ వచ్చాడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. అభిమానులతో పాటు ప్రేక్షకుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైనా ఆయన పట్టించుకోలేదు. ఐతే ఈ రీమేక్ పరంపరకు గత ఏడాది బ్రేక్ పడింది. స్ట్రెయిట్ సినిమాలు హరిహర వీరమల్లు, ఓజీలతో ప్రేక్షకులను పలకరించాడు. వీటిలో తొలి సినిమా నిరాశపరిచినా.. రెండో చిత్రం మంచి ఫలితాన్నందుకుంది. ఇక పవన్ చేతిలో ఉన్న ఏకైక చిత్రం.. ఉస్తాద్ భగత్ సింగ్. ఇది తమిళ బ్లాక్ బస్టర్ 'తెరి'కి రీమేక్ అనే అభిప్రాయంతోనే మొదట్నుంచి అందరూ ఉన్నారు. కానీ 'ఉస్తాద్..' రీమేక్ కానే కాదంటూ ఇటీవలే దర్శకుడు హరీష్ శంకర్ నొక్కి వక్కాణించాడు. నా సినిమాలో ఒక ఎపిసోడ్‌ను తమ చిత్రంలో పెట్టుకున్న 'తెరి' మూవీని నేనెందుకు రీమేక్ చేస్తా, 'కథ-మాటలు-దర్శకత్వం' అని కార్డ్ ఎందుకు వేసుకుంటా అని ఆయన ప్రశ్నించారు. దీంతో ఇది స్ట్రెయిట్ మూవీనేలే అని ఫ్యాన్స్‌లో ఉత్సాహం వచ్చింది. ఐతే స్వయంగా దర్శకుడే మీడియా ఇంటర్వ్యూల ద్వారా ఈ విషయం మీద క్లారిటీ ఇచ్చాడు కానీ.. బుక్ మై షో వాళ్లు మాత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' రీమేకే అని సంకేతాలు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ప్రతి సినిమాకు బుక్ మై షోలో సినాప్సిస్ ఇవ్వడం కామనే. చాలావరకు అది చిత్ర బృందం నుంచి తీసుకున్న సమాచారమే ఉంటుంది. ఐతే 'ఉస్తాద్..' కథా సారాంశం గురించి చెబుతూ.. ఒక ఐపీఎస్ అధికారి తన కూతురితో కలిసి అజ్ఞాతావాసంలో ఉంటాడని.. అంతకుముందు అతడి కుటుంబాన్ని కొందరు నాశనం చేస్తారని.. ఒక సందర్భంలో తన ఐడెంటిటీ బయటపడిపోవడంతో మళ్లీ తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఆ అధికారి ఏం చేశాడన్నది ఈ కథ అని అందులో పేర్కొన్నారు. ఈ సినాప్సిస్ 'తెరి'దే అని ఆ సినిమా చూసిన వాళ్లందరికీ అర్థమైపోతుంది. దీంతో హరీష్ ఒకవైపు రీమేక్ కాదు మొర్రో అంటుంటే.. బీఎంఎస్ వాళ్లు మాత్రం ఇది 'తెరి' రీమేక్ అన్నట్లుగా సినాప్సిస్ ఇవ్వడమేంటి అని పవన్ ఫ్యాన్స్ అయోమయంలో పడిపోయారు. సోషల్ మీడియాలో దీని గురించి చర్చ జరిగింది.




## చైతూ విలన్... బాలీవుడ్ సందీప్ వంగ!



కొందరు సినీ ప్రముఖులు మాట్లాడుతుంటే అందరూ అలెర్ట్ అవుతారు. వాళ్ల మాటతీరు భయం గొల్పేలా ఉంటుంది. ఎప్పుడూ ఫైర్ మీద ఉన్నట్లుగా కనిపించే ఆ వ్యక్తులు.. ఎప్పుడు ఏం చేస్తారో అన్నట్లుగా కంగారు పుట్టిస్తుంటారు. 'అర్జున్ రెడ్డి'తో టాలీవుడ్లో సెన్సేషన్ క్రియేట్ చేసి... కబీర్ సింగ్, యానిమల్ మూవీస్‌లో బాలీవుడ్‌లోనూ ప్రకంపనలు రేపిన సందీప్ రెడ్డి వంగ ఈ కోవకే చెందుతాడు. ప్రెస్ మీట్లలో, ఇంటర్వ్యూల్లో, స్టేజ్ మీద మాట్లాడేటపుడు సందీప్ చాలా సీరియస్‌గా కనిపిస్తుంటాడు. తనకు ఎవరైనా బ్రేక్ వేయాలని చూస్తే గట్టి పంచ్ వేయడానికి వెనుకాడడు. ఇప్పుడు సందీప్ రెడ్డి వంగను గుర్తు చేసేలా ఒక యువ నటుడు మాట్లాడ్డం సోషల్ మీడియా దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ నటుడి పేరు.. స్పర్శ్ శ్రీవాస్తవ. ఇతను బాలీవుడ్ క్లాసిక్ 'లాపతా లేడీస్'తో నటుడిగా చాలా మంచి పేరు సంపాదించాడు. అందులో అమాయకమైన పల్లెటూరి భర్త పాత్రలో స్పర్శ్ అదిరిపోయే పెర్ఫామెన్స్ ఇచ్చాడు. ఈ టాలెంటెడ్ యాక్టర్.. త్వరలోనే టాలీవుడ్లోకి అడుగు పెడుతున్నాడు. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య హీరోగా రూపొందుతున్న 'వృష కర్మ'లో స్పర్శ్ విలన్ పాత్ర చేశాడు. నిన్న రిలీజ్ చేసిన టీజర్లో అతనే హైలైట్ అయ్యాడు. టీజర్లోనే జనాలను భయపెట్టేశాడు స్పర్శ్.

ఐతే తెర మీదే కాదు.. బయట కూడా అతను జనాలను కాస్త కంగారు పెట్టేలాగే మాట్లాడాడు. టీజర్ లాంచ్ కార్యక్రమంలో అతను చాలా సీరియస్ స్పీచ్ ఇచ్చాడు. ఐతే స్పర్శ్ ఇప్పుడిప్పుడే తెలుగు నేర్చుకుంటున్నానంటూ ఇంగ్లీషులో మాట్లాడుతుంటే.. ఆడిటోరియంలో ఉన్న లేడీ జర్నలిస్ట్ గట్టిగా ఇంగ్లీష్ వద్దు అని చెప్పడంతో తను హిందీలో మాట్లాడడం మొదలు పెట్టాడు.. మళ్ళీ వెంటనే ఆవిడ అడ్డుచెప్పడంతో... నేను హిందీలో మాట్లాడే ప్రయత్నం చేస్తుంటే.. మీరు అడ్డుతగులుతున్నారంటూ.. వచ్చి మీరే మాట్లాడుకోండి అనేశాడు స్పర్శ్. దీంతో అక్కడ వాతావరణం కొంచెం వేడెక్కింది. స్పర్శ్ హావభావాలు, మాటతీరు చూస్తే అక్కడ ఉన్న వాళ్లకు సందీప్ రెడ్డి వంగనే గుర్తుకొచ్చాడు. బాలీవుడ్లోనూ ఒక వంగ ఉన్నాడంటూ.. యానిమల్ బీజీఎం వేసి కొందరు ఈ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తుండడం విశేషం.



# బిజినెస్ న్యూస్



## 25వేల బడ్జెట్‌లో ఫోన్ చూస్తున్నారా? మోటో నుంచి కొత్త ఫోన్



ఎడ్జ్ సిరీస్ ఫోన్లతో ఇండియన్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో తనకంటూ ప్రత్యేక మార్క్ సంపాదించిన మోటోరొలా.. ఎడ్జ్ 70 సిరీస్‌లో కొత్త ఫోన్‌ను లాంచ్ చేసింది. బిగ్ బ్యాటరీతో ఎడ్జ్ 70 ఫ్యూజన్‌ను విడుదల చేసింది. రూ.25 వేల బడ్జెట్‌లో పేరొందిన బ్రాండ్‌లో మంచి స్మార్ట్‌ఫోన్ కోసం చూస్తున్నవారు ఈ ఫోన్‌ను పరిశీలించొచ్చు. ఇంతకీ ఈ ఫోన్ ఎలా ఉంది? అప్‌డేట్స్ మాటేంటి? మోటోరొలా ఎడ్జ్70 ఫ్యూజన్ 6.78 అంగుళాల సూపర్ హెచ్‌డీ 1.5ఖ ఎక్స్‌ట్రీమ్ అమోలెడ్ డిస్‌ప్లేతో తీసుకొచ్చారు. 144 ఎఓ, హెచ్‌డీఆర్ 10ం, 5,200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో ఈ డిస్‌ప్లే పనిచేస్తుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటక్షన్ ఉంది. స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జెన్ 4 ప్రాసెసర్ ఇచ్చారు. ఔటాఫ్ ది బాక్స్ ఆండ్రాయిడ్ 16 ఆధారిత హెలోయూఐతో పనిచేస్తుంది. 3 ఏళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, ఐదేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ హామీ ఇస్తోంది. 50 ఎంపీ సోనీ ఎల్‌వైటీ-710 ప్రధాన కెమెరా ఉంది. 13 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 3 ఇన్ 1 లైట్ సెన్సర్ ఇచ్చారు. ముందువైపు 32 ఎంపీ కెమెరా ఉంది. ఇందులోని 7000 ఎంఏహెచ్ బ్యాటరీ 68ఔ టర్బోపవర్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. దీని బరువు 193 గ్రాములు. ఇక ధర విషయానికొస్తే.. మోటో ఎడ్జ్ 70 ఫ్యూజన్ మూడు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ 128జీబీ వేరియంట్ రూ.26,999, 8జీబీం 256జీబీ వేరియంట్ ధర రూ.29,999, 12జీబీం 256జీబీ వేరియంట్ ధర రూ.32,999గా నిర్ణయించారు. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులతో కొనుగోళ్లపై రూ.2 వేలు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. లేదా పాత ఫోన్ ఎక్స్ఛేంజీపై రూ.2వేలు అదనంగా ఇస్తోంది. దీంతో ఈ ఫోన్ ధర రూ.24,999 నుంచే ప్రారంభమవుతుంది. మార్చి 12 నుంచి ఫ్లిప్‌కార్ట్, మోటో వెబ్‌సైట్, రిటైల్ స్టోర్లలో విక్రయాలు ప్రారంభం కానున్నాయి. నేటి (మార్చి 6న) మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల మధ్య ఫ్లిప్‌కార్ట్‌లో ఎర్లీబర్డ్ సేల్ నిర్వహించనున్నారు.

## టెస్లా కార్లకు యాక్సిస్ బ్యాంక్ లోన్లు




ఎలక్ట్రిక్ వాహనాల దిగ్గజం టెస్లాకు ప్రిఫర్డ్ ఫైనాన్సర్‌గా వ్యవహరించే దిశగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు యాక్సిస్ బ్యాంక్ తెలిపింది. దీనితో దేశవ్యాప్తంగా టెస్లా కస్టమర్లకు ప్రత్యేక రుణ సదుపాయాలను అందించనున్నట్లు వివరించింది. ప్రధాన నగరాలు, వర్ధమాన ఈవీ హబ్‌లలో డిజిటల్ ఫైనాన్సింగ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. ప్రీమియం ఈవీ కొనుగోలుదారుల కోసం అనువైన రీపేమెంట్ పథకాలు, గరిష్టంగా 10 ఏళ్ల రుణ వ్యవధి, డిజిటల్ ఆన్‌బోర్డింగ్ మొదలైన సౌకర్యాలతో రుణాలను అందించనున్నట్లు యాక్సిస్ బ్యాంక్ ఈడీ మునీష్ శర్దా తెలిపారు. ఈ భాగస్వామ్యంతో టెస్లా వాహనాల కొనుగోలు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని బ్యాంక్ వర్గాలు తెలిపాయి. కస్టమర్లు డీలర్‌షిప్‌ల వద్దే లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తక్షణ రుణ ఆమోదం పొందే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో భారతదేశంలో ప్రీమియం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగడంతో పాటు ఈవీ మార్కెట్ విస్తరణకు కూడా ఈ ఒప్పందం దోహదపడుతుందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## బేర్ మళ్లీ వచ్చింది: భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్‌లు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో లాభాలు చవిచూసిన సూచీలు.. ఒక్కరోజు తిరగక ముందే మళ్లీ బేర్ గుప్పిట్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ వెయ్యి పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ 24,500 మార్కు దిగువన ముగిసింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధం ముమ్ముందు మరింత తీవ్ర రూపం దాలుస్తుందన్న భయాలు సూచీలను పడేశాయి. 'అసలు కథ ఇప్పుడే మొదలైందంటూ' అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ చేసిన వ్యాఖ్యలు దీనికి ఆజ్యం పోశాయి. సెన్సెక్స్ ఉదయం 79,658.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,015.90) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఆరంభంలో ఓ మోస్తరు నష్టాల్లో కొనసాగిన సూచీ.. ఆఖర్లో మరింత అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంది. దీంతో ఇంట్రాడేలో 78,812.18 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1097 పాయింట్ల నష్టంతో 78,918.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 315.45 పాయింట్ల నష్టంతో 24,450.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం 91.74గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. బీఈఎల్, రిలయన్స్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 86.98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5082 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. కారణాలు ఇవీ..

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధం ఇప్పుడే ముగిసే సూచనలు కనిపించడం లేదు. అసలు యుద్ధం ఇప్పుడే మొదలైందంటూ అమెరికా రక్షణ మంత్రి పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇరాన్‌పై యుద్ధం విషయంలో టైమ్ లిమిట్ అంటూ ఏమీ పెట్టుకోలేదని వ్యాఖ్యానించడం యుద్ధం దీర్ఘకాలం కొనసాగొచ్చన్న అంచనాలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తలతో చమురు ధరలు గరిష్ఠ స్థాయి వద్ద కొనసాగుతుండడం కూడా దిగుమతులపై ఆధారపడే మన దేశంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్న భయాలు నెలకొన్నాయి. ద్రవ్యోల్బణం, వృద్ధిపై భయాలు నెలకొన్నాయి.

దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో రూ.3762 కోట్ల విలువైన షేర్లు విక్రయించినట్లు ఎన్ఎస్ఈ డేటా చెబుతోంది. ఒక్క మార్చి నెల్లో రూ.21,436 కోట్ల విలువైన షేర్లను ఎఫ్ఐఐలు విక్రయించడమూ ప్రతికూల ప్రభావం చూపింది.

## టాటా స్టీల్ రూ. 11,000 కోట్ల పెట్టుబడులు




అధునాతన గ్రేడ్ ఉక్కును తయారు చేసే దిశగా జంషెడ్‌పూర్ ప్లాంటుపై రూ. 11,000 కోట్లు ఇన్వెస్ట్ చేసే ప్రణాళికలు ఉన్నట్లు టాటా గ్రూప్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు. ఇందుకోసం తాము రూపొందించిన టెక్నాలజీతో ఉక్కు ప్రాసెసింగ్ వేగవంతమవుతుందని, అలాగే కర్బన ఉద్గారాలు కూడా తగ్గుతాయని చెప్పారు. నెదర్లాండ్స్‌లో ప్రయోగాత్మక పరీక్షలు విజయవంతం అయిన నేపథ్యంలో 2030 నాటికి జంషెడ్‌పూర్‌లో 1 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చంద్రశేఖరన్ చెప్పారు. హైడ్రోజన్ ట్రక్కులపై కూడా టాటా మోటర్స్ ఇన్వెస్ట్ చేయనున్నట్లు వివరించారు. ఇక జార్ఖండ్‌లో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీని టాటా గ్రూప్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ముందు ఇరాన్ పని ముగించి..
## క్యూబా సంగతి చూస్తాం: ట్రంప్



క్యూబా లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశ ప్రభుత్వం అమెరికా జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ముందు ఇరాన్ పని ముగించి.. తర్వాత క్యూబా సంగతి చూస్తామన్నారు. అయితే అది ఎప్పుడో తెలియదన్నారు. ఇజ్రాయెల్ దళాలతో కలిసి, అనుకున్న దానికంటే వేగంగానే తమ దళాలు ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. వరుస దాడుల వల్ల ఇరాన్ సైనిక సామర్థ్యాలు కూడా భారీగా క్షీణించాయన్నారు. ఈ దాడులను ఎదుర్కోవడానికి వారికి తమలా వైమానిక దళం లేదని పేర్కొన్నారు. ఇరాన్ నావికాదళాన్ని కూడా తాము పూర్తిగా నాశనం చేశామని ట్రంప్ ప్రకటించారు. మూడు రోజుల్లోనే 24 ఇరాన్ నౌకలను తుడిచి పెట్టామన్నారు. దీంతో ఆ దేశ అధికారులు తమ కాళ్ల బేరానికి వచ్చారన్నారు. అణు ఒప్పందంపై చర్చలు జరప డానికి సిద్ధంగా ఉన్నట్లు పలువురు ఇరాన్ అధికారులు తమకు చెప్పారని.. అయితే, ఇప్పటికే ఆలస్యమైందని తాను చెప్పినట్టు పేర్కొన్నారు. టెహ్రాన్ రాజ కీయ భవిష్యత్తును పునర్నిర్మించడంలో ఇరాన్ దౌత్య వేత్తలు తమకు సహకరిం చాలన్నారు. మరోవైపు తమతో ఒప్పందం చేసుకోవడానికి క్యూబా సైతం ఎదురు చూస్తోందని ట్రంప్ పేర్కొ న్నారు. పశ్చిమాసియాలో తమ ఆపరేషన్ ముగిసిన తర్వాత అమెరికా విదేశాంగ విధాన ప్రాధాన్యాల్లో పలు మార్పులు చోటుచేసు కుంటాయన్నారు.

# ఖమేనీ అడ్డు తొలగించాలని నవంబర్‌లోనే నిర్ణయించుకొన్నాం
## ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కట్జ్ కీలక విషయాలు



అమెరికా- ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోవడం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ కీలక విషయాలు బయటపెట్టారు. సుప్రీం నేత అడ్డు తొలగించాలని తాము గతేడాది నవంబర్‌లోనే నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఓ మీడియాతో మాట్లాడుతూ.. గతేడాది చివర్లో ఓ ఉన్నత స్థాయి భద్రతా సమా వేశం జరిగిందని కట్జ్ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఖమేనీ అడ్డు తొలగించాలని గట్టిగా నిర్ణయించుకొన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇరాన్ పై కొనసాగుతున్న ఆపరేషన్.. 2026 మధ్యలో జరగాల్సి ఉందన్నారు. అప్పట్లో ఈ ప్రణాళిక గురించి అమెరికాకు వెల్లడించలేదన్నారు. ఇటీవల ఇరాన్ పాలనను వ్యతిరేకిస్తూ ఆ దేశంలో నిరసనలు జరిగిన సంగతి తెలిసిందే. ఆ ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (ఇశీఋశ్రీఐ ఞతీబఎజూ), నెతన్యాహుల మధ్య దీని గురించి చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఇరుదేశాలు సంయుక్తంగా ముందుగానే ఆపరేషన్ మొదలు పెట్టినట్లు వెల్లడించారు. ఆపరేషన్ తొలిరోజే ఖమేనీ కార్యాలయం లక్ష్యంగా అమెరికా- ఇజ్రాయెల్ భీకర దాడులు చేశాయి. ఈ దాడుల్లో ఖమేనీతో సహా ఆయన కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయారు. టెహ్రాన్‌లోని ట్రాఫిక్ కెమెరాలు, ఫోన్ నెట్‌వర్క్‌ను ట్రాక్ చేసి ఖమేనీ కదలికలపై నిఘా పెట్టి.. అత్యంత కచ్చితత్వంతో ఈ దాడి చేసినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ కూడా దాడులు చేస్తోంది. దీంతో ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు రణరంగాన్ని తలపిస్తున్నాయి.

# ఒమన్ ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ దాడి..
## ఇద్దరు భారతీయుల మృతి



ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికాల మధ్య ఉద్రిక్తతలు ఏడో రోజుకు చేరుకున్నాయి. తాజాగా.. హొర్ముజ్ జలసంధి ఒమన్ గల్ఫ్‌లో స్కైలైట్ అనే ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ చేసిన దాడిలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. మృతులను బిహార్‌కు చెందిన కెప్టెన్ ఆశిష్ కుమార్, మహారాష్ట్రలోని ముంబైకి చెందిన దీక్షిత్ సోలంకిగా గుర్తించారు. అదే నౌకలో పనిచేస్తున్న దలీప్ సింగ్ అనే రాజస్థాన్ వాసి ఆచూకీ గల్లంతైంది. ఫిబ్రవరి 22న వచ్చిన పలావు జెండాతో కూడిన ఈ ఆయిల్ ట్యాంకర్‌పై ఒమన్‌లోని ముసాందమ్ ఐల్యాండ్ సమీపంలో అనగా ఖసాబ్ ఓడరేవుకు ఉత్తరాన సుమారు 5 నాటికల్ మైళ్ల దూరంలో ఈ దాడి జరిగింది. ప్రమాద సమయంలో ఆ నౌకలో మొత్తం 20 మంది సిబ్బంది ఉండగా.. వారిలో 15 మంది భారతీయులు, మరో ఐదుగురు ఇరాన్ వాసులుగా తెలుస్తోంది. దాడి అనం తరం అందులోని సిబ్బందిని ఒమన్ మెరైన్ సెక్యూరిటీ సెంటర్ (ఎంఎస్‌సీ) అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. అయితే.. ఆ షిప్‌పై ఏ ఆయుధంతో దాడి జరిగిందనే వివ రాలు తెలియరాలేదు. ఈ దాడిలో మరణించిన ఇద్దరు భారతీయుల మృత దేహాలను స్వాధీనం చేసు కున్నారు అధికారులు. కాగా.. ఆశిష్ కుమార్ ఈ ఏడాది జనవరి 20న దుబాయ్ లోని మర్చంట్ నేవీలో చేరారు. ఫిబ్రవరి 22న ఒమన్‌కు వెళ్లే స్కైలైట్ షిప్‌నకు కెప్టెన్‌గా పనిచేస్తున్నారని ఆయన సోదరుడు ఆకాశ్ చెప్పారు. ఇక.. దీక్షిత్ సోలంకి ముంబైలో తన కుటుంబంతో నెలలపాటు గడిపిన అనంతరం ఇటీవలే విధుల్లోకి చేరారు. రాజస్థాన్‌లోని నాగౌర్ ప్రాంతానికి చెందిన దలీప్ సింగ్ జనవరి 22న ట్యాంకర్‌లో సిబ్బందిగా చేరారు. అయితే.. దాడి జరిగిన సమయంలో దలీప్ సింగ్ నౌక ముందుభాగంలో ఉన్నట్టు మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

# కూలిపోయిన సుఖోయ్ ఫైటర్ జెట్..
## పైలట్లు మృతి


ప్రతీకాత్మక చిత్రం

వాయుసేనకు చెందిన సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధవిమానం గల్లంతైన సంగతి తెలిసిందే. తాజాగా అది కూలిపోయిందని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) ప్రకటించింది. అస్సాంలోని కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో ఈ ఘటన జరిగినట్లు తెలిపింది. గురువారం సాయంత్రం జోర్హాట్ నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఈ యుద్ధ విమానం గల్లంతైంది. రాడర్‌తో సంబంధాలు తెగిపోయాయని అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో గాలింపు చర్యలు చేపట్టారు. జోర్హాట్ వైమానిక స్థావరానికి 60 కి.మీల దూరంలో ఉన్న కర్బి ఆంగ్లాంగ్ కొండ ప్రాంతంలో ఇది కూలిపోయినట్లు తాజాగా గుర్తించారు. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. వారిని స్క్వాడ్రన్ లీడర్ అనుజ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేశ్ దురాగ్‌కర్‌గా అధికారులు గుర్తించారు. వీరి మృతికి ఐఏఎఫ్ సంతాపం వ్యక్తం చేసింది.

# ఇరాన్ ప్రతీకార దాడుల వేళ..
## దుబాయ్ వాసులకు అలర్ట్





అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ ప్రతీకార దాడులు చేస్తోంది. అయితే, ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులు, డ్రోన్లను ఎప్పటికప్పుడు అడ్డుకుంటున్నామని యూఏఈ రక్షణశాఖ పేర్కొంది. ఈ క్రమంలోనే దేశ వ్యాప్తంగా భారీ శబ్దాలు వినిపిస్తున్నాయని తెలిపింది. ఇదే సమయంలో దుబాయ్ నగరం కూడా స్థానిక పౌరులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తోంది. శుక్రవారం కూడా క్షిపణి దాడులు జరిగే అవకాశం ఉందని కొందరికి మొబైల్ అలర్ట్‌లు వస్తున్నట్లు సమాచారం. అయితే, అలర్ట్ అందుకున్న వెంటనే కొందరు ఇళ్ల నుంచి బయటకు వెళ్లి లేదా వాహనాలు నిలిపి ఫొటోలు, వీడియోలు తీసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని యూఏఈ విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఇలాంటివాటికి దూరంగా ఉండాలని.. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని సూచించింది. ముందు జాగ్రత్త చర్యగా కిటికీలకు దూరంగా ఉండాలని తెలిపింది.

ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలనే దానిపై ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా స్థానిక పౌరులకు జాగ్రత్తలు చెబుతోంది.

# 25 ఏళ్లలో మోదీ ఒక్క సెలవూ తీసుకోలేదు

- సామాన్యుల సంక్షేమం కోసం తీవ్రంగా కృషిచేస్తున్నారు
- ప్రధానిపై కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ప్రశంసల వర్షం



సిడ్నీ: భారత ప్రధాని మోదీపై కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ప్రశంసల వర్షం కురిపించారు. సామాన్యులకు సంక్షేమ ఫలాలను చేరవేసేందుకు మోదీ తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. గత 25 ఏళ్లలో మోదీ ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదని, ఆయన ఓ విలక్షణ వ్యక్తి అని పేర్కొన్నారు. ఇటీవలే భారత్‌లో పర్యటించిన కార్నీ.. ఆస్ట్రేలియాలోని లోవీ ఇన్‌స్టిట్యూట్‌లో బుధవారం ఓ చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ గురించి చెబుతూ.. భారత్‌లో ఆర్థిక సంస్కరణల ద్వారా కోట్ల మందిని సంఘటిత ఆర్థిక వ్యవస్థలోకి మోదీ తీసుకొచ్చారని కితాబిచ్చారు. "2001లో తొలిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి.. ఈ 25 ఏళ్లలో మోదీ ఒక్క సెలవు కూడా తీసుకోలేదు. ప్రతి వారాంతం ఆయన ప్రచారానికి వెళ్తుంటారు. ఆయన ర్యాలీలకు 2.5 లక్షల మంది హాజరవుతుంటారు" అని కార్నీ పేర్కొన్నారు.

మెక్రాన్‌కు మోదీ ఫోన్..

దిల్లీ: ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో ప్రధాని మోదీ గురువారం ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. దౌత్యమార్గాల్లో చర్చలు జరిగి, అక్కడ తిరిగి శాంతి నెలకొనాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. పశ్చిమాసియాలో వీలైనంత త్వరగా శాంతి, సుస్థిరతలను పునరుద్ధరించే ప్రయత్నాలకు మద్దతిస్తామని స్పష్టం చేశారు.

## దుబాయ్-కోల్‌కతా విమాన సేవలు పునఃప్రారంభం

కోల్‌కతా: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా నాలుగురోజులుగా నిలిచిపోయిన విమాన సేవలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలోనే 130 మంది ప్రయాణికులతో దుబాయ్ నుంచి వచ్చిన బోయింగ్ విమానం గురువారం తెల్లవారుజామున కోల్‌కతా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. 55 మంది ప్రయాణికులతో తెల్లవారుజామున 3:59 గంటలకు తిరిగి దుబాయ్‌కి బయల్దేరినట్లు అధికారులు తెలిపారు.

13 ప్రత్యేక విమానాలు నడుపుతాం: స్పైస్‌జెట్ పశ్చిమాసియాలో చిక్కుకున్న ప్రయాణికులను భారత్‌కు చేర్చేందుకు 13 ప్రత్యేక విమానాలను నడపనున్నట్లు స్పైస్‌జెట్ సంస్థ ప్రకటించింది. ఫుజైరా నుంచి 12 విమానాలు ప్రారంభమవుతాయని వీటిలో 7 ముంబయికి, 5 దిల్లీ చేరుకుంటాయంది. మరొకటి దుబాయ్ నుంచి ముంబయికి వస్తుందని పేర్కొంది.


281 సర్వీసుల రద్దు దిల్లీ: పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో గురువారం మన దేశం నుంచి 281 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఈ పరిస్థితిని ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. దిల్లీ, బెంగళూరుల నుంచి 70 చొప్పున రద్దయ్యాయి.

# ఉత్తరాంధ్రలో
## రూ.56 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్!
### పరిశ్రమల శాఖకు రష్మీ గ్రూప్ ప్రతిపాదన




అమరావతి : ఉత్తరాంధ్రలో భారీ పరిశ్రమలు స్థాపించేందుకు ప్రఖ్యాత సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఆర్సెల్లార్ మిట్టల్ యేటా 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో స్టీల్ ప్లాంటు నిర్మించేందుకు ఇప్పటికే ముందుకు వచ్చింది. దీనికి అవసరమైన 2200 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. తాజాగా రూ.56 వేల కోట్లతో ఏటా 8 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామంటూ కోల్‌కతాకు చెందిన రష్మీ గ్రూప్ ప్రతిపాదించింది. దీనిపై పరిశ్రమల శాఖ సానుకూలంగా స్పందించింది. రష్మీ ప్రతినిధులు పరిశ్రమల శాఖ అధికారులతో కలసి ఉత్తరాంధ్ర ప్రాంతంలో పర్యటించారు.

## తెలంగాణ కొత్త గవర్నర్ శివప్రతాప్ శుక్లా



**జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్రకు బదిలీ**

**ఐదుగురు గవర్నర్ల మార్పు**

**ఒకరికి అదనపు బాధ్యతలు.. కొత్తగా ముగ్గురి నియామకం**

**బెంగాల్ గవర్నర్ ఆనందబోస్ రాజీనామా**

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. పశ్చిమబెంగాల్ గవర్నర్ సి.వి.ఆనందబోస్ ఆకస్మిక రాజీనామా దరిమిలా ఈ మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మహారాష్ట్రకు బదిలీచేసి ఆ స్థానంలో హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాను నియమించింది. 2024 జులై 31న తెలంగాణ గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మ ఇప్పుడు మహారాష్ట్రకు మారారు. ఇప్పుడు నియమించిన 9 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల గవర్నర్లు/ లెఫ్టినెంట్ గవర్నర్లలో అయిదుగురిని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేసింది. ఒకరికి అదనపు బాధ్యతలు అప్పగించింది. ముగ్గుర్ని కొత్తగా నియమించింది. మైనార్టీ వర్గానికి చెందిన బిహార్ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ పదవీకాలం ముగియడంతో ఆ స్థానాన్ని సయ్యేద్ అటా హస్నైన్‌తో భర్తీచేశారు.

# మా టార్గెట్ అమెరికా స్థావరాలే..
## దాడుల్లో ఎవరూ చనిపోలేదు: ఇరాన్ మంత్రి




పశ్చిమాసియాలోని అమెరికా ఆస్తులపై మాత్రమే తాము దాడులు చేస్తున్నామని ఇరాన్ విదేశాంగ సహాయ మంత్రి సయ్యద్ ఖతీబ్జాదే వెల్లడించారు. తమ దాడుల వల్ల పొరుగున ఉన్న అరబ్ దేశాల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో తన దేశం చేపడుతున్న చర్యలను ఆయన సమర్థించారు. "యూఎస్ ఆస్తులనే మేం లక్ష్యంగా చేసుకుంటున్నాం. అందుకే మా దాడుల వల్ల అరబ్ దేశాల్లో ప్రాణనష్టం సంభవించలేదు" అని ఖతీబ్జాదే అన్నారు. అలాగే ఇటీవల హిందూ మహా సముద్రంలో ఇరాన్ యుద్ధనౌక ఐరిస్ దేనా-75ను యూఎస్ ముంచేసిన సంగతి తెలిసిందే. "భారత స్నేహితుల ఆహ్వానం మేరకు ఆ నౌక ఇక్కడికి వచ్చింది. దానిపై అమెరికా దాడి దురదృష్టకరం" అని వ్యాఖ్యానించారు. అలాగే దిల్లీ పర్యటనలో భాగంగా ఆయన భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో భేటీ అయ్యారు. ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో ఖమేనీ సహా పాలనా వర్గానికి చెందిన పలువురు ఉన్నతస్థాయి వ్యక్తులు చనిపోయారు. వారి మృతితో ఇరాన్ రాజకీయ వ్యవస్థ కూలిపోతుందని ట్రంప్ ప్రభుత్వం వ్యాఖ్యలు చేస్తోంది. వాటిని ఖతీబ్జాదే తోసిపుచ్చారు. తమ దేశ పాలనా నిర్మాణం వ్యక్తులపై కాకుండా వ్యవస్థలపై ఆధారపడి ఉందని స్పష్టంచేశారు. "ఇరాన్‌లో రాజ్యాంగం ఉంది. ఎవరెవరు ఏఏ బాధ్యతలు నిర్వ హించాలనే దానిపై స్పష్టమైన విభజన ఉంది" అని అన్నారు.

## వెలుగులోకి మరిన్ని ఎప్‌స్టీన్ ఫైళ్లు..ట్రంప్‌పై సంచలన ఆరోపణలు



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన మరిన్ని ఫైళ్లను అమెరికా న్యాయశాఖ తాజాగా విడుదల చేసింది. వీటిల్లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆధారాలు ఉన్న పత్రాలు బయటకు వచ్చాయి. తాను మైనర్‌గా ఉన్నప్పుడు ట్రంప్ తనను లైంగికంగా వేధించినట్లు ఓ మహిళ 2019లో ఎఫ్‌బీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించినట్లు తెలుస్తోంది. తాను 13 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉన్న సమయంలో ఎప్‌స్టీన్ తనను ట్రంప్‌నకు పరిచయం చేసినట్లు మహిళ ఆరోపించింది. అనంతరం వారు ఇరువురు తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిపింది. ఆ సమయంలో ట్రంప్ తనతో అసభ్యంగా ప్రవర్తించినట్లు వెల్లడించింది. ఎప్‌స్టీన్ ఫైల్స్ వివాదం మొదలైనప్పటి నుంచి ఆ ఘటనలకు సంబంధించిన వివరాలు బయటకు చెప్పొద్దని తనకు, తన కుటుంబసభ్యులకు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు తెలిపింది.

# మహిళలే సమాజ ప్రగతికి శక్తి..
# మహిళా సాధికారతను కార్యరూపంలో నిలపాలి..

- మహిళా క్రీడా పోటీల ప్రారంభంలో పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఉత్సాహంగా సాగిన మహిళా క్రీడా పోటీలు





**విశాఖపట్టణం, నేటి మనదేశమ్ ప్రతినిధి : మార్చి 06** మహిళా సాధికారత మాటలకే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చినప్పుడే దానికి నిజమైన సార్ధకత చేకూరుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఒక వైపు కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ మరోవైపు కార్యాలయ బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వర్తించడం అభినంద నీయమని అన్నారు. అలాంటి వారికి అన్ని విధాలుగా అండగా నిలవటంతో పాటు, మహిళా సాధికారత సాధనకు దోహదపడాలని పిలుపునిచ్చారు. మార్చి 08న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో మహిళా అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి బెలూన్లను ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనా వ్యవహారాల్లో మహిళా అధికారులు, సిబ్బంది చురుకైన పాత్ర పోషిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కీలకంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు వివిధ రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తు న్నారని పేర్కొంటూ సునీతా విలియమ్స్, కల్పనా చావ్లా, పీవీ సింధు వంటి ప్రముఖులు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని చెప్పారు. వారిలాగా ప్రతి మహిళ తన లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలకు ఎద గాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదం చేస్తాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా జట్టు భావన, క్రమశిక్షణ, పోటీ స్ఫూర్తి వంటి విలువలు పెంపొందుతాయని, ఇవి వృత్తి జీవితంలో కూడా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ రోజు క్రీడా పోటీల్లో కనిపించిన ఉత్సాహం, క్రీడా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ దీర్ఘకాలం కొనసాగించాలని సూచించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, పలువురు డిప్యూటీ కలెక్టర్లు శేషశైలజ, అనిత, రామలక్ష్మి, మాధవి, ఇతర మహిళా అధికారులు, కలెక్టరేట్ ఏవో బీవీ రాణి, ఇతర విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం ఆనందోత్సవాల మధ్య కొనసాగింది.

# ఆస్తి పన్నుల రివిజన్ పిటిషన్లను క్షుణ్ణంగా పరిశీలించండి

- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, మార్చి 06 (నేటి మనదేశమ్) :** రెవిన్యూ విభాగానికి సంబంధించిన ఆస్తి పన్నుల రివిజన్ పిటిషన్లను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జోనల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ సమావేశ మందిరం నుండి రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఈ ఆర్ పి లపై అందరు జోనల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రెవెన్యూ విభాగానికి సంబంధించిన అన్ని జోన్లలో ఉన్న ఈ ఆర్ పి లను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించా లన్నారు. ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నుల మదింపు మొదలైన వాటి విషయాలలో అధికారులు ఆస్తులకు సంబంధించిన ప్లాను, దస్తావేజులు, ఆయా ప్రాంతాలు, ఆస్తుల పరిశీలన క్షుణ్ణంగా జరపాలన్నారు. ఈ ఆర్ పి లో పెట్టుకున్న దరఖాస్తులకు సంబంధించి ఆస్తి పన్నుల తగ్గింపు, సర్దుబాట్లు, వడ్డీ మాపి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ఈ ఆర్ పి దాఖలు చేసిన ఆర్జీదారుడు తమ ఆస్తులకు సంబంధించిన ఆస్తి పన్నులను పూర్తి స్థాయిలో చెల్లించిన పిదప మాత్రమే వాటిని పరిగణనలోనికి తీసుకొని తగు ప్రక్రియ జరపాలని జోనల్ కమీషనర్లకు కమీషనర్ ఆదేశించారు. అలాగే 2025-26 సంవత్సరంనకు సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీలు, సంబంధిత బకాయిలను వెంటనే వసూళ్లు చేసే ప్రక్రియ నిరంతరం జరిగేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్లకు కమీషనర్ ఆదేశించారు.

# మహిళలు సంఘటితంగా ముందుకు రావాలి

- అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, మార్చి 06 (నేటి మనదేశమ్) :** అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన కేంద్రంలో కుట్టు శిక్షణ మరియు కంప్యూటర్ శిక్షణ పొందుతున్న మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీకి చెందిన జిల్లా స్పోర్ట్స్ డైరెక్టర్ జూన్ గెలియాట్ రోడ్రిగ్యూస్ హాజరై మాట్లాడారు. క్రీడలు జాతీయ ఐక్యతకు ప్రతీకలని, ముఖ్యంగా ఆడపిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని ఆమె అన్నారు. క్రీడల ద్వారా మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు. ఆసరా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు శ్రీ సునీత మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను రూపుమాపగల శక్తి కలవారని తెలిపారు. శిక్షణ ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించి తమ కాళ్లపై తాము నిలబడాలని సూచించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆర్.ఎన్. మాధవి మాట్లాడుతూ మహిళల ఓటు హక్కు మరియు కార్మిక హక్కుల కోసం న్యూయార్క్ నగరంలో కుట్టు కార్మిక మహిళలు చేసిన పోరాటాల ఫలితంగానే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవిర్భవించిందని వివరించారు. సమాజంలో మహిళలపై పెరుగుతున్న హింస, అసమానతలపై గళం విప్పాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డా. కె. రమాప్రభ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం నుంచి నేటి వరకు దేశ అభివృద్ధి కోసం జరిగిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛను అనుభవిస్తున్నామని చెప్పారు. మహిళలు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అల్లూరి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ వీఎస్పీ పద్మనాభరాజు మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ సావిత్రి, అరుణ, ఉషా మనోరంజిని పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు మణి మరియు కాంచన నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న ఆసరా చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు శ్రీ సునీత గారు, యోగా టీచర్ సావిత్రి గారిని సత్కరించారు. కుట్టు మరియు కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 12 వినతులు

- ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ మంజూరు ప్రక్రియ వేగవంత చేయండి
- అడ్వర్టైజ్మెంట్ టాక్స్ ల వసూళ్ళపై దృష్టి సారించండి. - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





**విశాఖపట్నం, మార్చి 06 (నేటి మనదేశమ్) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 12 వినతులు స్వీకరించడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరం లో చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు, సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నా+=ా కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించ్టందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 12 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 02, ఈస్ట్ జోన్ కు 04, నార్త్ జోన్ కు 01, వెస్ట్ జోన్ కు 01, పెందుర్తి జోన్ కు 03, గాజువాక జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ జివిఎంసి పరిధిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు జరుగుచున్నా, నిబంధనలను ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలపై, టౌన్ ప్లానింగు విభాగం పై, ఎలాంటి ఫిర్యాదులపై ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను నిర్ణీత సమయం లో విభాగాధిపతులు పరిష్కరించాలని, స్వీకరించిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని, వచ్చిన ఫిర్యాదులను దిగువ స్థాయి సిబ్బంది నుండి పై అధికారి వరకు వివరణ అడిగి తెలుసుకొని వచ్చిన ఆర్జీని తక్షణమే పరిష్కారమయ్యే విధంగా చూడాలని టౌన్ ప్లానింగ్ అధికారులను, సిబ్బందిని కమిషనరు ఆదేశించారు. అలాగే అడ్వర్టైజ్మెంట్ టాక్స్ డిమాండు, వసూళ్ళపై, ఎల్ఆర్ఎస్, బి పి ఎస్ ధరఖాస్తుల మంజూరు ప్రక్రియ పై ఆరాతీసి అడ్వర్టైజ్మెంట్ టాక్స్ ఇప్పటివరకు ఎంత వసూలు అయిందని, కొత్తగా పన్ను వేయవలసినవి ఎన్ని గుర్తించారని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలతో పాటు ఇతర అడ్వర్టైజ్మెంట్ యొక్క డిమాండ్లను తయారుచేసి నిర్ణీత కాలం లో అడ్వర్టైజ్మెంట్ పన్నులు వసూలు చేయాలని, అలాగే అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీల యొక్క హోర్డింగ్ ల అడ్వర్టైజ్మెంట్ టాక్స్ లను నిర్ణీత కాలం లో వసూళ్ళు చేయాలని చీఫ్ సిటీ ప్లానర్ ను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్, బిపిఎస్ ధరఖాస్తుల మంజూరుకై సంబంధిత ఆస్తులను స్వయంగా పరిశీలించి మంజూరు ప్రక్రియను వేగవంత చేయాలని టౌన్ ప్లానింగు అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని కమిషనరు తెలిపారు.

# ఘనంగా డిపిఎస్ కిడ్స్ స్కూల్లో మహిళా దినోత్సవం వేడుకలు





**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, మార్చి 06 :** మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలంటే ప్రతి మహిళ స్వశక్తి పై ఆధారపడాలని అప్పుడు మహిళల్లో చైతన్యం పెరుగుతుందని శ్రీహరిపురం డి పి ఎస్ కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కొత్తపల్లి పుష్పలత అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం డి పి ఎస్ కిడ్స్ స్కూల్ ఆవరణలో మహిళా దినోత్సవం వేడుకలను ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఏ విధంగా ఎదగాలి కుటుంబానికి మార్గదర్శకంగా ఏ విధంగా ఉండాలి అన్న అంశాలపై మహిళలను ఉద్దేశించి పేర్కొన్నారు.

అనంతరం స్కూల్ చిల్డ్రన్స్ వివిధ సంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు.

ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పలత పలువురు మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెల్లి,రెల్లి ఉప కులాల ఐక్య వేదిక ఏర్పాటు

రాష్ట్ర కన్వీనర్ గారెల్లి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.వడ్డాది.మధుసూదనరావు





**విశాఖపట్నం:**రాష్ట్రంలో ఆర్థికంగా సామాజికంగా రాజకీయ పరంగా వెనకబడి ఉన్న రెల్లి,రెల్లి ఉప కులాల ఐక్య వేదికకు శ్రీకారం చుట్టాలని సభ్యులంతా ముక్తకంఠంతో పిలుపు నిచ్చారు.ఈ మేరకుసిరిపురం ఫ్యూజన్ ఫుడ్స్ హోటల్ లో రెల్లి కుల ముఖ్యనాయకులుసమావేశమయ్యారు.కుల సంఘాలు ఎన్ని ఉన్నా మనకు మంచిదే గాని మనరెల్లి కుల వెనుకబాటును ప్రధానంగా ఉమ్మడి వేదిక పై గళం వినిపించే నాయకత్వం లేని కారణంగా మనం సమాజంలో అణచి వేయబడ్డామని కుల పెద్దలు అభిప్రాయపడ్డారు. ఇకపై మనం పూర్తి స్థాయిలో రెల్లి,రెల్లి ఉప కులాల ఐక్య వేదిక కు శ్రీకారం చుట్టాలని సభ్యులంతా తీర్మానించారు.అందుకు తగు కార్యాచరణలో భాగంగా రెల్లి, రెల్లిఉపకులాల ఐక్య వేదికనుఏర్పాటు చేసారు.ఈ రెల్లి, రెల్లి ఉపకులాల ఐక్య వేదికకుముఖ్య కార్యనిర్వాహణ కమిటీని ఎన్నుకున్నారు.సభ్యుల సూచనల మేరకు అందరి ఆమోదంతోరెల్లి, రెల్లి ఉప కులాల ఐక్య వేదికకు రాష్ట్ర రెల్లి కార్పొరేషన్ మాజీ చైర్మన్ప్రముఖ న్యాయవాదిడా.వడ్డాది మధుసూదనరావును రాష్ట్ర కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధులుగా ఎర్రంశెట్టి శ్రీనివాస్ ఎర్రంశెట్టి సురేష్ విశాఖపట్నశీకో ఆర్డినేటర్ గా సొండి రవి కుమార్ అలాగే విశాఖ జిల్లా మహిళాకన్వీనర్ గా బౌరిశెట్టిఅనురాధలను సభ్యులఆమోదంతో నియామకం జరిగింది.ఇక నుంచి ఐక్య వేదిక క్షేత్ర స్థాయిలో అన్ని ఉల్లికుల సంఘాల పెద్దలను నాయకులను గౌరవిస్తూ భవిష్యత్ ఉద్యమ కార్యక్రమాలపై దృష్టి సారించాలని సమావేశంలో తీర్మానించారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com